Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి: 4 సంచిక: 138
పేజీలు - 8 వెల- రూ 5:00
తెలంగాణ జాతీయ దినపత్రిక
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శనివారం 18, నవంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## తెలంగాణలో కాంగ్రెస్ స్వీప్ ఖాయం



3లో..

# తెలంగాణ కోసం పదేళ్లుగా కష్టపడ్డా

### ఎవడో మళ్లీ వస్తే ఆగం అవుతాం..ఆలోచించండి

### కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది

### పరకాల ప్రచారంలో సిఎం కెసిఆర్

పరకాల,నవంబర్17 : తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ఈ పదేండ్లు ఎంతో కష్టపడ్డాం అని, తలసరి ఆదాయంలో రాష్ట్రం నంబర్‌వన్‌గా నిలిచిందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. మరి ఇప్పుడు ఎవడో వస్తే, వానికి ఓటు వేస్తే.. ఈ పదేండ్లు పడ్డ కష్టం బూడిదలో పోసిన పన్నీరు కావాల్నా..?ఆలోచించండని కేసీఆర్ సూచించారు. పరకాల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాదలో కేసీఆర్ పాల్గొని చల్లా ధర్మారెడ్డికి మద్దతుగా ప్రసంగించారు.తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిచేందుకు పది ఏండ్ల నుంచి మేం కష్టపడ్డాం.. తెలంగాణ రాష్ట్రం వచ్చిననాడు తలసరి ఆదాయంలో మన ర్యాంకు 19, 20 ఉండే. మేం పడ్డ కష్టానికి తలసరి ఆదాయంలో ఇవాళ ఇండియాలో తెలంగాణ నంబర్ వన్‌లో ఉంది. ఒకప్పుడు కరువుతో గొడగొడ ఏడ్సిన తెలంగాణ ఇది. భీవండికి బతుకపోయిన తెలంగాణ ఇది. కానీ అనేక మంచి కార్యక్రమాలు చేపట్టిన తర్వాత ఇవాళ 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిస్తుంది. ఇంకా చిన్న చిన్న ప్రాజెక్టులు పూర్తయితే నాలుగు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి, దేశానికే అన్నం పెట్టే తెలంగాణ తయారైతది. మరి మేం ఈ పదేండ్లు పడ్డ కష్టం బూడిదలో పోపిన సన్నీరు కావాల్నా..? ఇదే ప్రగతి కొనసాగాలంటే బీఆర్ఎస్సే ఉండాల్నా..? అనేది మీరు చర్చించి, నిర్ణయించాలి. అనేక సంక్షేమ కార్యక్రమాలు, మంచి పనులు బీఆర్ఎస్ చేసింది. ఇవన్నీ మీ కండ్ల ముందున్నాయి అని కేసీఆర్ తెలిపారు. తెలంగాణలో వ్యవసాయాన్ని నిలబెట్టాలని చెప్పి.. అనేక కార్యక్రమాలు అమలు చేశాం. రైతు బాగుంటేనే దేశం బాగుంటది.. గ్రామాలు మంచిగా అయితవని కఠినమైన నిర్ణయాలు తీసుకొని కొన్ని కార్యక్రమాలు అమలు చేసుకున్నాం. గతంలో ప్రాజెక్టు కింద నీళ్లు పారితే పన్నులు వసూళ్లు చేసేవారు. ఇవాళ నీటి తిరువా పన్ను లేదు. బకాయిలు రద్దు చేశాం. 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నాం. రైతుబంధు పథకాన్ని పుట్టించి, పెట్టుబడి అందిస్తున్నాం. అదృష్టం బాగాలేక రైతు చనిపోతే 5 లక్షలు బీమా ఇస్తున్నాం. పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుంది. ఇవన్నీ మీ కండ్ల ముందు జరుగుతు న్నాయి అని కేసీఆర్ తెలిపారు. కేసీఆర్‌కు పని లేదు.. రైతుబంధు



ఇచ్చి డబ్బులు వేస్ట్ చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు అంటున్నరు. 10 వేల రైతుబంధును 16 వేలకు తీసుకుపోతాం. ఎప్పుడంటే చల్లా ధర్మారెడ్డి గెలిస్తే. అదే విధంగా 24 గంటల కరెంట్ అవసరం లేదని రేవంత్ అంటుండు. 3 గంటలు చాలు అంటుండు.

## దంబరం స్పందన చాలా ఆలస్యమైంది

- హంతకుడే సంతాపం తెలిపినట్లుంది
- చిదంబరం మాట్లాడిన తీరు దారుణం
- యువత ఆత్మబలిదానాలకు కాంగ్రెస్ దే బాధ్యత
- చిదంబరం వ్యాఖ్యలపై కేటీఆర్, హరీశ్ రావు విమర్శలు

హైదరాబాద్,నవంబర్17 : తెలంగాణ ఉద్యమంలో కొందరు ఈ నేల కోసం ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని.. ఆ ఆత్మహత్యలకు అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయడమే కారణమని, కాంగ్రెస్‌దే బాధ్యత అని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని కాంగ్రెస్ మాజీ మంత్రి చిదంబరం వ్యాఖ్యానించారు. కేసీఆర్ సీఎం అయిన తరవాత ఈ ప్రభుత్వ పాలనలో నాలుగు వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. ఈ ఆత్మహత్యలకు బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. చిదంబరం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మంత్రులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కాంగ్రెస్ నేత చిదంబరం మాట్లాడిన తీరు చూస్తుంటే.. హంతకుడే సంతాపం తెలిపినట్లుగా ఉందని మంత్రులు కేటీఆర్, హరీశ రావు విమర్శించారు. తెలంగాణపై ప్రకటన చేసిన తర్వాత.. దాన్ని వెనక్కి తీసుకున్న ఫలితంగానే ఉద్యమంలో యువకులు బలిదానం చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో చాలా మంది ప్రాణాలు కోల్పోయినందుకు బాధగా ఉందన్న చిదంబరం వ్యాఖ్యలపై కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. చిదంబరం స్పందన చాలా ఆలస్యమైందన్న కేటీఆర్....

## తెలంగాణ ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్17 : తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్? పార్టీ ఇవ్వలేదని.. ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్?లోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ అగ్ర నేత, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా శనివారం రానున్న సందర్భంలో.. అమిత్ షా పాల్గొననున్న కార్యక్రమాలు, మేనిఫెస్టో విడుదలపై వివరణ ఇచ్చారు. రాష్ట్రానికి బీజేపీ అగ్రనేతలు వరుసగా రానుండడంతో శనివారం నుంచి ఆ పార్టీ ప్రచారం హెూరెత్తనుంది. తదుపరి కార్యాచరణపై బీజేపీ మీడియా సెంటర్?లో పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పాల్గొని.. ఈ క్రమంలోనే కాంగ్రెస్?పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్? పార్టీ ఇవ్వలేదని.. ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని విస్తృతంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. ప్రచారంలో భాగంగా దేశ ప్రధానిమంత్రి మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, యోగి అదిత్య నాథ్, హిమంత విశ్వ శర్మ సభల్లో పాల్గొంటారని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ కుటుంబ, అవినీతి పాలనను ప్రజలకు తెలియజేస్తామని వివరించారు.

## అధికారంలోకి రాగానే కులగణన

### ఆరుగ్యారెంటీలను అమలు చేస్తాం

### మహిళల ఖాతాల్లో 2500 వేస్తాం

### బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటే

### ప్రజల తెలంగాణ దొరలచేతుల్లో బందీ

### వరంగల్ ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్



వరంగల్,నవంబర్17 : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కుల గణన చేడతామని కాంగ్రెస్ పార్టీ నాయ కుడు రాహుల్ గాంధీ అన్నారు. ప్రజల కోసం ఇచ్చిన తెలంగాణ దొరల పాలయ్యి ఒదని అన్నారు. వరంగల్ రుద్రమదేవి కూడలిలో శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా ఆ రాష్ట్రంలో ప్రతిపైసా పేదలకే వెళ్తుందన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల బ్యాంకు ఖాతాలో ప్రతి నెల రూ.2,500 వేస్తామని. రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. విద్యార్థుల చదువు, కోచింగ్ కోసం యువ వికాసం కింద రూ.5 లక్షలు ఇస్తామని, చేయూత పథకం కింద వృద్ధులు, వితంతువులకు ప్రతి నెల రూ.4 వేలు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై తొలి మంత్రివర్గంలోనే నిర్ణయం తీసుకొని సంతకాలు పెట్టిస్తామని వివరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కేవలం కొందరి కేసమే పని చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ తన మిత్రుడు అదానీకి లబ్ధి చేకూరేలా పని చేస్తుంటే, సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు లాభం చేకూరుస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఇవ్వలేదని విమర్శించారు. దళితులు, మైనారిటీలు, అణగారిన వర్గాలు లాభపడతాయని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కాంగ్రెస్ ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని, కేవలం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే న్యాయం జరుగుతోందని విమర్శించారు.

## కష్టాలు తీర్చిన నాయకుడిని మర్చిపోవద్దు : హరీశ్‌రావు



సిద్దిపేట,నవంబర్17 : మర్కుక్ దశ, దిశ మార్చింది కేసీఆర్ నీళ్ల కష్టాలు తీర్చాడు. రోడ్లు లేక నాడు ఎంతో ఇబ్బందులు. నేడు డబుల్ రోడ్లు కనిపి స్తున్నాయి. గతుకుల గజ్వేల్(ఉజీతీలివశ్రీ)ను బతుకుల గజ్వేల్ చేసిండని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు గజ్వేల్ నియోజకవర్గం, మర్కుక్‌లో కేసీఆర్ గెలుపును కాంక్షిస్తూ మంత్రి హరీశ్ రావు రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నెత్తిమీద గంగమ్మ లెక్క కొండ పోచమ్మ సాగర్ తెచ్చింది కేసీఆర్. ఎన్నికల సమయంలో ఎవడో వచ్చి బిడ్డా బిడ్డా అంటే నమ్మి మోసపోవద్దు. ఇంకొకడు వస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉండదు, అభివృద్ధి ఉండదని స్పష్టం చేశారు. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అంటే నేడు పోదాం పద సర్కారు దవాఖాన అంటున్నారు. ఈసారి బీఆర్ఎస్ గెలవగానే సన్నబియ్యం, పాత బియ్యం ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. అసైన్డ్ ల్యాండ్స్‌కి పట్టా ఇచ్చి హక్కులు ఇవ్వబోతున్నం. సిలిండర్ ధరలు పెంచిన బిజెపి వాళ్లని ప్రశ్నించా లన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బుతుల్లోనే బుద్ధి చెప్పాలని సూచించారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌ను మంచి మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంట్ వస్తది. 10 ఊఖ మోటార్ ఎవరు కొనివ్వాలి. రేవంత్ రెడ్డికి వ్యవసాయం అంటే తెల్వదని విమర్శించారు. 30 తేదీన అందరం కారుకు గుద్దాలి. బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. మంత్రి హరీశ్ రావు సమక్షంలో పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ముషీరాబాద్‌లో ముక్కోణపు పోటీ



2లో..

## ప్రజానాడి





# జనసేనతోనే మా పయనం

- వచ్చే ఎన్నికల్లో కలిసే పోటీ చేస్తాం
- టిడిపితో పొత్తు కేంద్ర కమిటీ చూసుకుంటుంది
- వైసిపి అవినీతి,అక్రమాలపైనే మా పోరాటం
- ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి విమర్శ



నెల్లూరు,నవంబర్17 : ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే వెళ్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ఏపీలో జనసేనతో పొత్తులో ఉన్నామని స్పష్టం చేశారు. అయితే టీడీపీతో పొత్తు ఇతర అంశాలపై బీజేపీ అగ్రనాయకత్వం ఎన్నికలకు ముందు నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. వైసీపీ అవినీతి, అక్రమాలు, అరాచకాలపై పోరాటం చేస్తామని దగ్గుబాటి పురంధేశ్వరి వెల్లడించారు. నెల్లూరు జిల్లాలో దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం పర్యటించారు. ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసి కక్ష పూరిత రాజకీయాలతో కాలం గడుపుతోందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తే ఇతర పార్టీలతో సంబంధాలు అంటగట్టడం...కేసులు పెట్టి వేధించడం దారుణం అని పురందేశ్వరి అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలకు కేంద్రమే నిధులి స్తోందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం సొంతంగా చేస్తున్న పని ఒక్కటీ కూడా లేదని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నించడం విపక్షాల హక్కు అని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గతుకుల రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారని... పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదని విమర్శించారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏపీలో కుంభకోణాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పురందేశ్వరి వెల్లడించారు.జనసేన పార్టీతో కలిసి వెళ్తామని పురందేశ్వరి చెబుతున్నప్పటికీ.. జనేసన పార్టీ మాత్రం ఇప్పటికే టీడీపీతో పొత్తును ఖరారు చేసుకుంది. నియోజకవర్గ స్థాయి వరకూ సమన్వయం కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. రెండు పార్టీల నేతలు కలిసి పని చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అయితే ఎక్కడా బీజేపీని కలుపుకుని పోవాలని అనుకోవడం లేదు. బీజేపీ గురించి పట్టించుకోవడం లేదు. బీజేపీ నేతలు కూడా రెండు వర్గాలుగా విడిపోయారు. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడం లేదు. మొదట జనసేన ఒంటరిగా పోటీ చేయాలని అనుకుంది. కానీ తర్వాత బీజేపీతో పొత్తుల ప్రతిపాదనలు రావడంతో అంగీకరిచింది. మొత్తంగా



ఎనిమిది స్థానాల్లో పోటీ చేస్తున్నారు. పోటీ అయితే చేస్తున్నారు కానీ.. ప్రచారాలు చేయడం లేదు. అక్కడ టీడీపీ మద్దతు ఇస్తుందో లేదో తెలియదు. ధికారికంగా ఎలాంటి ప్రకటనలు చేయలేదు. అందుకే ఎన్నికల ఫలితాల తర్వాత ఏపీలోనూ పొత్తుల అంశంపై బీజేపీ వైపు నుంచి కొన్ని చర్యలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర్లోనే ఉండే అవకాశం ఉండటంతో వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ గూటికి చేరిన రాములమ్మ

- ఖర్గే సమక్షంలో పార్టీలో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ అధ్యక్షుడు



హైదరాబాద్,నవంబర్17 : మాజీ ఎంపీ విజయశాంతి తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. గాంధీభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సమక్షంలో విజయశాంతి కాంగ్రెస్‌లో చేరారు. రాములమ్మకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ ఎంపీ సీటు హామీతో విజయశాంతి హస్తం పార్టీలో చేరినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలే బీజేపీకి రాజీనామా చేసిన ఆమె గత కొంత కాలంగా కమలం పార్టీలో ఆమె అంటీము ట్టనట్టుగా వ్యవహరించారు. అసంతృప్తి నేతలతో రహస్య సమావేశాలు కూడా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగానే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంటకస్వామి కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. అదే సమయంలో రాములమ్మ కూడా చెయ్యి పార్టీలోకి వెళ్లిపోతారని ప్రచారం నడిచింది. మొత్తం మీద ఎంపీ సీటు హామీ మేరకు కాంగ్రెస్‌లో చేరినట్లు సమాచారం. గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు విజయశాంతి స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్నారు.

# ముషీరాబాద్‌లో ముక్కోణపు పోటీ

- ఎంపిగా ఉన్న పరిచయాలతో అంజన్ దూకుడు
- రెండోసారి గెలుపుకోసం ఎమ్మెల్యే ముఠాగోపాల్ యత్నం

**హైదరాబాద్,నవంబర్17 :** నగరం నడిబొడ్డున అతి ముఖ్యమైన అసెంబ్లీ సెగ్మెంట్ ముషీరాబాద్ నియోజకవర్గంలో పోటీ తీవ్రంగా ఉంది. ప్రధానంగా కాంగ్రెస్ అబ్యర్థి అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ మధ్య పోటీ ఉంది. బిజెపి అభ్యర్థి పూజరాజు ఉన్నా పెద్దగా ప్రభావం చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇకపోతే ఎంపిగా గతంలో ఉన్న అంజన్ కుమార్ యాదవ్ ఇప్పుడు అభ్యర్థిగా దిగడంతో తనకున్న పరిచయాలతో దూసుకుపోతున్నారు. ఒకప్పుడు ఇక్కడ బిజెపి నేత లక్ష్మణ్ గెలిచారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉండే ప్రాంతం కావడంతో కార్మికులు, మైనార్టీలు ఎక్కువగా నివసిస్తుంటారు. ఎన్నికలేవైనా వీరే ఓట్లే కీలకంగా ఉంటాయి. ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిస్తే మంత్రి పదవి ఖాయం అనే సెంటిమెంట్ కూడా ఉంది. మాజీ సీఎం టి.అంజయ్య, శ్రీపతి రాజేశ్వర్, కోదండరెడ్డి, నాయిని నర్సింహారెడ్డి వంటి నేతలు ఇక్కడ నుంచి పోటీ చేసి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ప్రధాన పార్టీలు ముషీరాబాద్ సెగ్మెంట్ ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ సిట్టింగ్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠాగోపాల్ రెండోసారి గెలవాలనే పట్టుదలతో ఉన్నారు. కాగా 2004, 2009లో సికింద్రాబాద్ ఎంపీగా రెండుసార్లు గెలిచిన అంజన్‌కుమార్‌యాదవ ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఆయన ఎంపీగా చేసినప్పుడు ఈ నియోజకవర్గం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోనే ఉండడంతో ఆయనకు పూర్తి అవగాహన ఉందంటున్నారు. బీజేపీ జాతీయ నేత, ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ఆశీస్సులతో ప్రస్తుతం పూసరాజు ఆ పార్టీ తరఫున తన అదృష్టాన్ని పరీక్షించుకునే పనిలో ఉన్నారు. ముషీరాబాద్‌లో అధికంగా పేద, మధ్యతరగతి కుటుంబాల వారే నివసిస్తుంటారు. దాదాపు అన్ని బీసీ కులాల వారు ఉంటారు. ముస్లిం, క్రిస్టియన్, మైనార్టీలు కూడా ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో అధికంగానే ఉన్నారు. ఇక్కడి నుంచి 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ముఠాగోపాల్ 2018 ఎన్నికల్లో మళ్లీ బరిలో నిలిచి తొలిసారి గెలిచారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అంజన్ కుమార్ కొడుకు అనిల్‌కుమార్యాదవ్, బీజేపీ నుంచి పోటీ చేసిన కె. లక్ష్మణ్ ఓటమిచెందారు. నియోజక వర్గంలోని భోలక్ పూర్, బంగ్లాదేశ్, రాంనగర్, దయారా మార్కెట్, అడిక్‌మెట్ తదితర ప్రాంతాల్లో ముస్లిం ఓటర్లు అధికంగా ఉన్నారు. అశోక్‌నగర్, ముషీరాబాద్, గోల్కొండ చౌరస్తా తదితర ప్రాంతాల్లో క్రిస్టియన్ ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. అభ్యర్థి గెలుపులో వీరి ఓట్లే కీలకంగా ఉంటాయి. ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి గెలిపిస్తుందనే ధీమాతో అంజన్ కుమార్ ఉన్నారు. అంతేకాకుండా ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గంపై తనకు పూర్తి అవగాహన ఉందని, ఇక్కడి ప్రజల సమస్యలను తెలిసిన వాడినని చెప్పుకుంటున్నారు. తనకు గెలుపునకు వస్తే ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుందంటున్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్‌పై ఉన్న వ్యతిరేకత కూడా తనకు అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు. కాంగ్రెస్? ఆరు గ్యారంటీ పథకాలు తనకు కలిసి వచ్చే అంశాలని కూడా ఆయన నమ్ముతున్నారు. సెగ్మెంట్?లోని యాదవుల ఓట్లు తనకే పడతాయని, బీసీ కులాలు, మైనార్టీ ఓటర్లు కాంగ్రెస్ వైపు ఉండడం కూడా తనకు కలిసివస్తుందని



నమ్ముతున్నారు. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా పని చేసిన రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ ప్రస్తుతం జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన ఆశీస్సులతోనే పార్టీ నుంచి టికెట్ దక్కించుకున్న పూస రాజు ఈసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పూస రాజు తండ్రి పూస స్వామి గతంలో కాంగ్రెస్‌లో కీలక నేతగా కొనసాగారు. ఆయనకు ఇక్కడున్న పలుకుబడి రాజుకు అనుకూలంగా మారుతుందని భావిస్తున్నారు. బీజేపీకి బలమైన కేడర్ ÷–ఉండడంతో గెలుపుపై ధీమాతో ఉన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పథకాలు, రాష్ట్రంలోని ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత కలిసి వస్తుందని పూస రాజు చెబుతున్నారు. కేసీఆర్ ఇమేజ్, ప్రభుత్వ పథకాలే తనను గెలిపిస్తాయన్న ధీమాతో ముఠా గోపాల్ ఉన్నారు. 2 నెలలుగా ప్రచారం కొనసాగిస్తూ.. తను చేసిన అభివృద్ధి పనులతో ప్రజల్లోకి వెళ్తున్నారు.

# అభ్యర్థులను నీడలా ఫాలో అవుతున్న షాడో టీంలు!

**హైదరాబాద్, నవంబర్ 17 :** ఎలక్షన్ కోడ్ అమలుపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రచారాలు, సభ లు, సమావేశాల్లపుడు ఎలక్షన్ కమిషన్(ఈసీ) నిబంధనలు పాటించనోళ్లపై కేసు లుపెడుతున్నారు. ఇందుకు అభ్యర్థుల వెంట ఇద్దరు కానిస్టేబుల్స్‌తో పాటు షాడో టీమ్స్ ఏర్పాటు చేశారు. ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్స్‌తో నిఘా పెట్టారు. నామినేషన్స్ ఉపసంహరణ ముగిసిన తర్వాత ప్రధాన పార్టీల అభ్యర్థులను, వారి అనుచరులను నీడలా అనుసరిస్తున్నారు. ఇందుకోసం గ్రేటర్ హైదరాబాద్ లోని 3 కమిషనరేట్ల పరిధిలో 120 షాడో టీమ్స్ పనిచేస్తున్నాయి. ఒ క్కో టీమ్‌లో ఇద్దరు కానిస్టేబుల్స్.. అభ్యర్థులను నిరంతరం ఫాలో చేస్తూ కార్యకర్తలతో కలిసి ప్రచా రాలు, రోడ్ షోలలో పాల్గొంటున్నారు. ఎప్పటికప్పుడు రిపోర్ట్‌ను స్థానిక డీసీపీలు, రిటర్నింగ్‌ఆఫీసర్, ఈసీకి ఆన్‌లైన్‌లో పంపిస్తున్నారు. ఉల్లంఘించేవాళ్లపై కేసులు పెడుతున్నారు. ఈ సీక్రెట్ ఆపరేషన్ లో ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారంలో కార్యకర్తలతో పాటు పోలీసులు కూడా కలిసిపోతున్నారు. ని యోజకవర్గాల పార్టీ ఆఫీసులలో రాత్రీపగలు మఫ్టీలో తిరుగుతున్నారు. అభ్యర్థుల ప్రోగ్రామ్స్ వివరా లతో పాటు డబ్బుల పంపిణీ, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఇస్తున్న గిఫ్ట్‌లను గురించి ఈసీకి సమా చారం చేరవేస్తున్నారు. స్థానిక బూత్ లెవల్ కార్యకర్తల వివరాలను సేకరిస్తున్నారు. డబ్బు పంపిణీకి ఎక్కువగా అవకాశాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి రిపోర్ట్ సిద్ధం చేస్తున్నారు. ప్రచార రథాలు, జెం డాలు, రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం ఇలా అభ్యర్థులు పాల్గొనే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన పూర్తి సమాచారం పోలీసులు సేకరిస్తున్నారు. వివాదాస్పద కామెంట్లు, గొడవలను రికార్డ్ చేస్తున్నా రు. నేతల రోజువారీ ఖర్చులను తెలుసుకుంటున్నారు. హవాలా క్యాష్ ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించిన వివరాలపైనా నిఘా వేశారు. ప్రచారాల్లో న్యూసెన్స్ కు పాల్పడేవారిపైనా కేసులు ఫైల్ చేస్తు న్నారు. ఇలా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి 43 కేసులు పెట్టారు.

## బడా నేతల నివాసాల నిలయం బర్కత్‌పురా!

**హైదరాబాద్ నవంబర్ 17 :** ప్రజాప్రతినిధులు సహా పలువురు రాజకీయ నేతల నివాసా లకు తొలినుంచి నగరంలోని బర్కత్‌పుర పెట్టింది పేరు. నగరం నడిబొడ్డున ఇది ఉండటంతో పాటు నాడు భాగ్యనగరం విస్తరించకపోవడంతో అనేకమంది రాజకీయ నేతలు, వీఐపీలు ఇక్కడే నివసించే వారు. సచివాలయం, అసెంబ్లీకి దగ్గరగా ఉండటం, ప్రశాంత వాతావరణం ఉండటంతో ఎక్కువ మం ది నేతలు తమ నివాసానికి బర్కత్‌పురనే ఎంచుకునేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్ల మెంటు సభ్యులుగా వ్యవహరించిన బాబుల్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు ఈ ప్రాంతంలోనే నివాసముండేవారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు జి.సంజీవరెడ్డి నేటికీ బర్కత్‌పుర హౌసింగ్ బోర్డు కాలనీలోనే నివసిస్తున్నారు. బూర్గుల మొదలుకుని కిషన్‌రెడ్డి వరకు.. హైదరాబాదు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, దివంగత బూర్గుల రామకృష్ణారావు నివాసం బర్క త్‌పుర చమన్‌కు సమీపంలో ఉండేది. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా పనిచేసిన టి.అంజయ్య కూడా బర్కత్‌పురలోనే నివసించేవారు. స్థానిక హౌసింగ్‌బోర్డ్ కాలనీ పార్కును ఇప్పటికీ అంజయ్య ఉద్యానంగా పిలుస్తుండటం విశేషం. ఎన్‌టీఆర్ హయాంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన మహేంద్రనాథ్, ఉమ్మడి రాష్ట్ర సీఎం ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి కొంతకాలం బర్కత్‌పురలోనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మాజీ మంత్రి, దివంగత నాయిని నర్సింహారెడ్డి కుటుంబం ఇక్కడే నివసిస్తుంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి మహేం దర్‌రెడ్డి కూడ ఇక్కడే ఉండేవారని స్థానికులు చెబుతారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, హుడా మాజీ చైర్మన్ తుమ్మల ప్రతాప్‌రెడ్డిలు బర్కత్‌పురలోనే నివసిస్తున్నారు. కేంద్ర మంత్రి, జి.కిషన్‌రెడ్డి 1978 నుంచి బర్కత్‌పురలోనే నివాసముంటున్నారు.

# గతంలో నన్ను బాధ పెట్టారు

**ఈసారి అలా జరగొద్దు**

**దేశ ప్రజాస్వామ్యంలో పరిణతి ఇంకా రావాలి**

**ఎన్నికలొచ్చాయంటే అడ్డగోలుగా జమాబందీలు**

**బీఆర్?ఎస్ పుట్టిందే తెలంగాణ రాష్ట్రం కోసం**

**తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ**

**హుజూరాబాద్? ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**



**హుజూరాబాద్,నవంబర్17 :** దేశ ప్రజాస్వామ్యంలో రావాల్సినంత పరిణతి ఇంకా రాలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా.. సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. పోటీ చేస్తున్న అభ్యర్థి గుణగణాలతో పాటు వారి పార్టీ చరిత్ర కూడా చూడాలని ప్రజలకు సూచించారు. ప్రజల గురించి ఏ పార్టీ ఎలా ఆలోచిస్తుందో గమనించి ఓటు వేయాలని కోరారు. గతంలో తనను బాధ పెట్టారని.. ఈసారి అలా జరగొద్దని కేసీఆర్ పేర్కొన్నారు. గతంలో తనను బాధ పెట్టారని.. ఈసారి అలా జరగొద్దని బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. పాలిచ్చే బర్రెను వదిలి పెట్టి ఎవరైనా దున్నపోతును తెచ్చుకుంటారా అని ప్రజలను ప్రశ్నించారు. కరీంనగర్? జిల్లా హుజూరాబాద్?లోని ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలొచ్చాయంటే అడ్డగోలు జమాబందీలు జరుగుతుంటాయని కేసీఆర్ హెచ్చరించారు. ఇళ్లకు వెళ్లిన తర్వాత రాయి ఏదో.. రత్నం ఏదో ఆలోచించుకోవాలని సూచించారు. అక్కడ నిలబడింది ఎవరు.. గుణ గణాలు, పార్టీల చరిత్ర, నడవడి ఏంటో బేరీజు వేసుకోవాలని కోరారు. అడ్డగోలుగా ఓటు వేయవద్దని సూచించారు. బీఅర్?ఎస్ పుట్టిందే తెలంగాణ రాష్ట్రం కోసమని.. కాంగ్రెస్, బీజేపీల చరిత్ర గురించి కూడా ప్రజలు తెలుసుకోవాలని తెలిపారు. మంచి పార్టీకి ఓటు వేస్తే అంతా మంచే జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని.. ఇది ఉద్యమాల గడ్డ అని తాను కూడా ఇక్కడికి ఎన్నోసార్లు వచ్చానని వివరించారు. బీజేపీ చరిత్ర పదేళ్లు అయిందన్నసీఎం కేసీఆర్ .. దేశవ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు ఇచ్చినా తెలంగాణకు ఒక్క కాలేజీ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటేయ్యాలో ప్రజలే ఆలోచించుకోవాలని సూచించారు. మోటార్లకు మీటర్లు పెట్టకపోతే నిధుల్లో కోత పెడతానన్నా తాను పట్టించుకోలేదని సీఎం చెప్పారు. రైతుబంధు 16 వేలు కావాలంటే ఇక్కడ కౌశిక్ రెడ్డి గెలవాలని.. అయన గెలిస్తేనే అక్కడ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ,భట్టి విక్రమార్క ,రేవంత్?రెడ్డిలు ధరణి బంగాళాఖాతంలో వేసి.. భూమాత పెడతారనంటున్నారని ఆరోపించారు. ధరణి పోతే మరి రైతుబంధు ఎలా వస్తుందో ఒక్కసారి ఆలోచించుకోమని ప్రజలను ప్రశ్నించారు. పేదల గురించి ఆలోచించే ఏకైక పార్టీ బీఆర్?ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. హుజూరాబాద్‌లో బీజేపీ గెలిస్తే ఏమొస్తదని.. ఇప్పుడు ఇక్కడ గెలిచినా ఈటల రాజేందర్ ఇన్నాళ్లనుంచి ఒక్కపైసా పని చేసిండా అని సీఎం కేసీఆర్ ప్రజలను అడిగారు. అక్కడ బీఅర్ఎస్ ప్రభుత్వం వచ్చి.. ఇక్కడ హుజూరాబాద్? నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి గెలవకపోతే ఏం లాభంలేదని తెలిపారు. కౌశిక్ రెడ్డి తన కుమారుడు లాంటి వాడని.. తనతోనే హైదరాబాద్?లో ఉంటారని పేర్కొన్నారు. ఈటల రాజేందర్?లేని రోజుల్లోనే కౌశిక్ రెడ్డి తండ్రి గులాబీ జెండామోశారని గుర్తుచేశారు. దేశ ప్రజాస్వామ్యంలో రావాల్సినంత పరిణతి ఇంకా రాలేదని సీఎం కేసీఆర్ ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా.. సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. పోటీ చేస్తున్న అభ్యర్థి గుణగణాలతో పాటు వారి పార్టీ చరిత్ర కూడా చూడాలని హుజూరాబాద్ ప్రజలకు సూచించారు. ప్రజల గురించి ఏ పార్టీ ఎలా ఆలోచిస్తుందో గమనించి ఓటు వేయా లని కోరారు. ఉన్న తెలంగాణను ఒకప్పుడు ఊడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఎంతో మోసం చేసిందని సీఎం కేసీఆర్ ఆరోపించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ స్వీప్ ఖాయం

- బిఆర్ఎస్ అక్రమాలతో ప్రజల్లో ఆగ్రహం
- ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధం: షబ్బీర్ అలీ

**నిజామాబాద్,నవంబర్17 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేస్తుందని ఆ పార్టీ అభ్యర్థి మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. కామారెడ్డిలో కెసిఆర్ పోటీతో ఓటమి ఖాయమని ప్రజలు తేల్చేయబోతున్నారని అన్నారు. గజ్వేల్‌లో ఓటమి భయంతోనే ఇక్కడ పోటీకి దిగారని, మాస్టర్ ప్లాన్ సక్సెస్ కాకపోవడంతో ఇక్కడ నేరుగా తిష్టవేయాలన్న వ్యూహంతో వస్తున్నారని ప్రజలు, రైతులు భయంతో ఉన్నారని షబ్బీర్ అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని, ఆ పార్టీకి 20 సీట్లు కూడా రావన్నారు. శుక్రవారం అర్బన్ నియోజకవర్గంలో ఉదయమే ఆయన పలువురిని కలసి ఓట్లు అభ్యర్థించారు. కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తానని తన కల్వకుంట్ల ఫ్యామిలీనే బంగారు కుటుంబం చేసుకున్నడు. కాళేశ్వరం రీడిజైన్ పేరుతో రైతులను ఆగం చేసి, రూ.లక్ష కోట్లు దండుకున్నడు. తెలంగాణ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడితే ఆయన ఇంట్లోనే ఆరుగురికి ఉద్యోగాలు ఇచ్చుకున్నడని విమర్శించారు. ఇంటింటికీ నీళ్లు ఇవ్వకుంటే ఓట్లు అడగనన్న కేసీఆర్.. పాత వాటర్ ట్యాంకులకు రంగులద్ది ఇవే మిషన్ భగీరథ ట్యాంకులు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిషన్ భగీరథ పేరిట రూ.40 వేల కోట్లను కేసీఆర్ దోచుకున్నారన్నారు. చిన్న రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందనుకుంటే కేసీఆర్ అవినీతిమయం చేశారన్నారు.



పేదలకు డబుల్ బెడ్రూమ్‌లు ఇవ్వలేదు కానీ.. కేసీఆర్, కేటీఆర్, హరీశ రావు, కవిత, సడ్డకుని కుమారుడికి ఒకొక్కరికి 100 ఎకరాల్లో ఫామ్ హౌస్‌లు కట్టించారని ఆరోపించారు. బిఆర్ఎస్ నేతలు అవినీతి, అక్రమాలు, దోపిడీ, దౌర్జన్యాలతో ప్రజలు విసుగు చెందారని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందుకే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం ఉద్యోగులు, రైతులు, జనం చనిపోవద్దని, పార్లమెంట్‌లో గళం విప్పింది కాంగ్రెస్ నేతలని గుర్తుచేశారు. అందుకే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేస్తుందని షబ్బీర్ అలీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని, ఆ పార్టీకి 20 సీట్లు కూడా రావన్నారు.

# తెలంగాణ ప్రజలే మెడలు వంచి సాధించుకున్నారు

(మొదటిపేజీ తరువాయి)



ఎన్నికల మేనిఫెస్టో క్షేత్ర స్థాయిలోకి వెళ్లేలా కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎన్ని హామీలు ఇచ్చినా.. 75 ఏళ్లలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఓట్లు పొందాలనే తప్ప.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దోపిడీ చేసి.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాయన్నారు. తెలంగాణను ఆలస్యంగా ఇవ్వడం వల్లే ఆత్మ బలిదానాలు చేసుకున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం చెబుతున్నారు. తెలంగాణ ఇస్తానని వెనకడుగు వేయడంతోనే.. పన్నెండు వందల మందిని పొట్టన పెట్టుకున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చినా సరే.. దేశంలో డబ్బై అయిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడే హామీలు నెరవేర్చిన దాఖలాలు లేవు. మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం. కాబట్టి ఆ పార్టీ ఇచ్చినటువంటి ఎన్నికల ప్రణాళికపై, గ్యారెంటీలపైన ఎక్కువగా చర్చించాల్సిన అవసరం లేదు. ఎక్కువగా అంచనాలు వేయాల్సిన పని లేదు. ఏదో రకంగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందాలనే దుర్మార్గపు ఆలోచన తప్ప.. ఎన్నికల ప్రణాళికలో ఏ రకమైన చిత్తశుద్ధి లేదని అన్నారు. ధరణి పేరుతో ఈ రాష్ట్రంలో పెద్ద కుంభకోణం జరిగిందని రాజ్యసభ సభ్యుడు, బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. గ్రామంలోని రెవెన్యూ రికార్డులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని.. అనేక భూములను అన్యాక్రాంతం చేసిందని విమర్శించారు. దీనివల్ల చాలా మంది వ్యక్తులు భూములు కోల్పోయారని అన్నారు. బాధితులు ఫిర్యాదులు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని.. ఇది కోట్లాది రూపాయల కుంభకోణమేనని బీఆర్ఎస్?పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలన్న ఆయన.. బీజేపీ అధికారంలోకి వచ్చాక పూర్తి స్థాయి దర్యాప్తు జరుపుతామని.. మేనిఫెస్టోలో సైతం దీనిని పొందు పరుస్తామని స్పష్టం చేశారు.

# కోరుట్లలో గట్టి పోటీ ఇస్తున్న అర్వింద్



- పసుపు బోర్డు కలసి వస్తుందన్న భరోసా
- ముత్యంపేట ఫ్యాక్టరీని తెరిపిస్తానంటూ హామీలు

**జగిత్యాల,నవంబర్17 :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో గట్టి పోటీతప్పేలా లేదు. మూడు ప్రధాన పార్టీల నుంచి సీనియర్ నేతల వారసులు బరిలో ఉండడంతో పోటీ ఆసక్తి రేపుతోంది. అన్నింటికి మించి ఎంపి ధర్మపురి అర్వింద్ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగడంతో ఆసక్తి పెరిగింది. ప్రధాని మోడీతో పసుపుబోర్డు ప్రకటించడంతో ఆయనలో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. ఇక్కడ పసుపు రైతులు కూడా అధికంగా ఉండడం ఆయనకు కలసి వచ్చే అంశంగా చూడాలి. ధర్మపురి అర్వింద్ ఈసారి ఎమ్మెల్యేగా బీజేపీ నుంచి కోరుట్ల బరిలో నిలిచారు. ఇక్కడ బీజేపీ టికెట్ కోసం సీనియర్ నేత సురభి భూమ్ రావు కొడుకు నవీన్, డాక్టర్ జేఎన్ వెంకట్ పోటీపడ్డారు. కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటు ప్రకటన చేయడంతో అర్వింద్ కోరుట్ల నియోజకవర్గాన్ని ఎంచుకొని రంగంలోకి దిగారు. ఎంపీగా గడిచిన నాలుగున్నరేండ్లలో చేసిన అభివృద్ధి, కేంద్రం నుంచి విడుదల చేయించిన నిధులు, పసుపు బోర్డు ఏర్పాటు లాంటి అంశాలపై ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కేంద్రాన్ని ఒప్పించి, రాష్ట్రానికి పసుపుబోర్డు తెచ్చానని చెప్పు కుంటున్నారు. ఈ పసుపు బోర్డే తనను గెలిపిస్తుందనే ఆశతో అర్వింద్ ఉన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇస్తున్నారు. కొత్తగా ఫ్యాక్టరీల ఏర్పాటు చేయించి, స్థానిక యువతకు ఉద్యోగాలు వచ్చేలా చేస్తానంటున్నారు. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు కొడుకు డాక్టర్ సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నుంచి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు కొడుకు నర్సింగరావు పోటీ చేస్తున్నారు. పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఓట్లుగా మలచుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానన్న హామీని కేసీఆర్ నిలబెట్టుకోలేకపోవడాన్ని ఈ ఇద్దరూ ఎత్తిచూపుతున్నారు. ఇటీవల పసుపు బోర్డు ఏర్పాటుపై కేంద్రం ప్రకటన చేయడంతో దానిని బీజేపీ అభ్యర్థి అర్వింద్ ప్రచారాస్త్రంగా మలుచుకున్నారు. జువ్వాడి రత్నాకర్ తనయుడు జువ్వాడి నర్సింగరావు గత ఎన్నికల్లో కోరుట్ల నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బరిలో నిలిచారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నారు. తన తండ్రి రత్నాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు, తీసుకొచ్చిన వెటర్నరీ కాలేజీ, డిగ్రీ కాలేజీ గురించి పదేపదే ప్రస్తావిస్తున్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ రీ ఓపెనింగ్ కోసం రైతుల పక్షాన చేసిన పోరాటం నర్సింగరావుకు కలిసి వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. కోరుట్లలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటనతో పాటు, పాదయాత్రలో ముత్యంపేట చెరుకు ఫ్యాక్టరీని రీఓపెన్ చేయిస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటన ఓట్లు తెచ్చి పెడుతాయని చెబున్నారు. కానీ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క, ఆమె కొడుకు కరంచంద్‌తో పాటు, సీనియర్ నేతలు కల్వకుంట్ల సుజిత్ రావు, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కోరుట్ల కాంగ్రెస్‌టికెట్?ఆశించి భంగపడ్డారు. వీరంతా నర్సింగరావుకు ఏమేరకు సహకరిస్తారనేదానిపై కాంగ్రెస్ విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. దీంతో అసంతృప్త నేతలందరినీ పిలిపించుకున్న పార్టీ పెద్దలు, నర్సింగరావు గెలుపు కోసం పనిచేయాలని, అధికారంలోకి వచ్చాక సముచిత స్థానం కల్పిస్తామని బుజ్జగిస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుత ఎమ్మెల్యే, తండ్రి విద్యాసాగర్ రావుతో కలిసి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ కొంత కాలంగా కోరుట్ల బీఆర్ఎస్‌లో యాక్టివ్‌గా పనిచేస్తున్నారు. ఫ్రీ హెల్త్ క్యాంపులు పెట్టడంతోపాటు ఉద్యోగ మేళాలు పెట్టి గుర్తింపు పొందారు. స్థానికంగా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తూ డిస్కౌంట్ల డాక్టర్‌గా పేరు ఉంది. వీటితోపాటు ఎమ్మెల్యేగా తండ్రి చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు తనని గెలిపిస్తాయని సంజయ్ భావిస్తున్నారు. షుగర్ ఫ్యాక్టరీ రీఓపెన్ చేయించకపోవడం బీఆర్ఎస్‌కు మైనస్‌గా కనిపిస్తోంది. రైతులతో పాటు, మైనార్టీల ఓట్లు ఎక్కువగా చీలిపోయే అవకాశం ఉందనే చర్చ జరుగుతున్నది.

# దంబరం స్పందన చాలా ఆలస్యమైంది

(మొదటిపేజీ తరువాయి)

1952–2014 మధ్య కాలంలో వందల మంది తెలంగాణ యువత ఆత్మబలిదానాలు చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీదే బాధ్యత అని స్పష్టం చేశారు. ఇప్పుడు మీరు ఎంత కష్టపడ్డా.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిన అన్యాయాలను ప్రజలు మర్చి పోరన్నారు. మరోవైపు చిదంబరం వ్యాఖ్యలపై 'ఎక్స్' వేదికగా స్పందించిన మంత్రి హరీశ్ రావు .. అప్పటి నెహ్రూ ప్రభుత్వం తాత్సారం చేయడం వల్లే కదా పొట్టి శ్రీరాములు చనిపోయారని అన్నారు. చరిత్ర తెలియనిది కేసీఆర్‌కు కాదు.. చిదంబరమే వక్ర భాష్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇంతకీ చిదంబరం ఏం అన్నారంటే.. : తెలంగాణలో కేసీఆర్ సర్కారు అన్ని రంగాల్లో విఫలమైందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం విమర్శించారు. ద్రవ్యోల్బణంతో పాటు నిరుద్యోగంతోపాటు అన్ని రకాల నిత్యావసరాల సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన చిదం బరం... వంట గ్యాస్ ధరలు తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువగా ఉన్నాయని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో అప్పులు 404శాతం పెరిగాయని,ప్రజలపైతలసరి అప్పు దాదాపుగా లక్ష రూపాయలు ఉందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కొందరు ఈ నేల కోసం ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని చిదంరబం వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమవడంతో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నిత్యా వసరాల ధరలు భారీగా పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలూ దేశంలోకెల్లా ఇక్కడే ఎక్కువగాఉన్నాయి. టీఎస్‌పీఎస్సీలో 22 లక్షల మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3,016 భృతి చెల్లిస్తామని 2018 ఎన్నికల్లో హామీ ఇచ్చి అమలు చేయలేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కాంగ్రెస్‌కు ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీల అమలుకు నిధులను సమకూర్చుకునేందుకు రాష్ట్ర నేతలు హోంవర్క్ చేసిన తరవాతే వాటిని ప్రకటించారు.

# కాంగ్రెస్ పార్టీ పాలనలో నరకం

- పథకాల పేరుతో కర్నాటకలో మోసం
- తెలంగాణలో కూడా మోసం చేయాలని కుట్రలు : మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,నవంబర్17 :** ఐదు గ్యారంటీలతో కర్ణాటక ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలతో మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆ పార్టీ పాలనలో కర్ణాటక ప్రజలు నరకం చూస్తున్నారన్నారు. పాత పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పాతర వేస్తున్నదని, పిల్లలకు ఇచ్చే స్కాలర్‌షిప్‌ల్లో కూడా కోత పెట్టిందని విమర్శించారు. అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వడం లేదన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తికతోపాటు పలువురు నేతలు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ మాట్లాడుతూ కర్ణాటక ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారన్నారు. ఢిల్లీ నాయకులను నమ్మితే మోసపోతామని చెప్పారు. కర్ణాటకలో హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ ఆచూకీ లేదని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారి కూడా ఆ రాష్ట్రానికి వెళ్లలేదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కర్ణాటక దివాళా తీసిందని ఆరోపించారు. వెలుగుల దీపావళి కావాలా? దివాళా తీసిన కర్ణాటక కావాలా? అనే ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలు నిర్ణయం తీసుకునే సమయం వచ్చిందని చెప్పారు. కర్ణాటకలో ఏం జరుగుతుందో తెలంగాణ రైతులు గమనించాలన్నారు. అక్కడి ప్రజలు ప్రభుత్వంపై ఇప్పటికే యుద్ధం చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గాల్లో తిరిగే పరిస్థితి లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారని విమర్శించారు. కర్ణాటలో తీవ్రమైన కరంటు కోతలు విధిస్తున్నారని దీంతో ఆరు నెలల్లోనే 357 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. నేను రైతుని అని గర్వంగా చెప్పుకునే స్థితికి సీఎం కేసీఆర్ తెలంగాణను తీసుకొచ్చారన్నారు. కర్ణాటక పరిస్థితి మనకెందుకన్నారు. కాంగ్రెస్ నేతలు గెలిచేవరకు ఒక్క ఛాన్స్ అంటారని, ఆ తర్వాత ఎక్స్‌క్యూజ్‌మీ అంటారని విమర్శించారు. వన్ ఛాన్స్ కాంగ్రెస్ నేతలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కర్ణాటకలో ఆరు నెలల్లో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ రాలేదన్నారు. రాహుల్ గాంధీ.. రాంగ్ గాంధీగా మారిపోయారని విమర్శించారు. కర్ణాటకలో ఫెయిల్యూర్ మోడల్‌ను మెడలో వేసుకుని తెలంగాణకు వస్తున్నారని చెప్పారు. కర్ణాటకలో రైతు బంధు ఇవ్వడం లేదని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో విఫలమైందని చెప్పారు. 6 నెలల క్రితం చేసిన చిన్న తప్పుకు కర్ణాటక ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. వెన్నుపోటు కాంగ్రెస్‌ను నమ్ముకుంటే గుండెపోటు గ్యారెంటీ అన్నారు. కర్ణాటక తరహాలో తెలంగాణ ప్రజలు మోసపోరన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని చిన్నదిచేసేలా చిదంబరం మాట్లాడారని విమర్శించారు. హిరోషిమా, నాగాసాకి మీద అణుబాంబులు వేసిన అమెరికా సారీ చెప్పినట్లుగా ఆయన తీరుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో మందిని కాల్చిచంపిన డయ్యర్ సారీ చెప్పినట్లు ఉందన్నారు. ఆత్మబలిదానాలు చేసిన బిడ్డల తల్లిదండ్రులు కొరడాతో కొట్టినా కాంగ్రెస్ పార్టీ పాపం పోదని ఆగ్రహం వ్యక్తంచేశారు.



## గ్యారంటీ గాంధీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పినా

### వారి పాపాలకు ప్రాయశ్చిత్తం ఉండదు : ఎంఎల్‌సి కవిత



**హైదరాబాద్: నవంబర్17** తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఏళ్లు పోరాడిన సరైన సమయంలో స్పందించకపోవటంతో అనేక మంది యువకులు ప్రాణాలు తీసుకున్నారని వారి ప్రాణాలు పోవటానికి కాంగ్రెస్ పార్టీ అలసత్వమే కారణమని ఎంఎల్‌సి కవిత ఆరోపించారు. సోనియా, రాహుల్ గాంధీలు అమవీరుల స్థూపం ముందు మోకరిల్లినా వారి పాపాలకు ప్రాయశ్చిత్తం ఉండదని కవిత అన్నారు. పదేండ్లలో ఒక్కసారి కూడా గాంధీ కుటుంబానికి వందలాది తల్లుల కడుపు కోత గుర్తురాకపోవడం బాధాకరమన్నారు.ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను మోసం చేసిన గాంధీలు కనీసం స్వయంగా క్షమాపణ చెప్పలేరా అంటూ నిలదీశారు. గ్యారంటీలకు గాంధీలు, క్షమాపణలకు బంట్రోతులా అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆక్షేపించారు.'గ్యారంటీలకు గాంధీలు, క్షమాపణలకు బంట్రోతులా! ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను మోసం చేసిన గాంధీలు కనీసం స్వయంగా క్షమాపణ చెప్పలేరా? పదేండ్లలో ఒక్కసారి కూడా మీ కుటుంబానికి వందలాది తల్లుల కడుపు కోత గుర్తు రాకపోవడం బాధాకరం!. ఈ గడ్డమీద జోడోయాత్రలు చేసి ఒక్కసారి కూడా జై తెలంగాణ చెప్పకపోవడం దారుణం. ఈ రోజుకీ మీకు అమరవీరుల స్థూపానికి దారి తెలియకపోవడం అత్యంత బాధాకరం. సోనియా, రాహుల్ గాంధీలు అమరవీరుల స్థూపం ముందు మోకరిల్లినా మీ పాపాలకు ప్రాయశ్చిత్తం ఉండదు!' అని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

## బిఆర్ఎస్‌కు ఫీలించ్ఛాంబర్ మద్ధతు



**హైదరాబాద్,నవంబర్17 :** బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలిపాలని నిర్ణయించుకున్నట్లు ఫిలించాంబర్ అధ్యక్షుడు రామకృష్ణగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదేళ్లుగా చిత్ర పరిశ్రమకు సహాయ సహకారాలు అందిస్తున్నందున..సినీ కార్మికులందరూ ఈనెల 30న జరిగే పోలింగ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతునిస్తూ, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. టికెట్ రేట్లు, స్పెషల్‌షో, షూటింగ్ లొకేషన్‌కు అనుమతులు..ఇలా చిత్రపరిశ్రమకు ఏ అవసరం ఉన్నా.. ప్రభుత్వం తరపున మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాసగౌడ్, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, పద్మారావుగౌడ్, ప్రకాష్ గౌడ్ తదితరులు వెంటనే స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో నటుడు సత్యప్రకాష్, నిర్మాతలు గురురాజ్, సాగర్, కాచం సత్యనారాయణ, రమేష్ నాయుడు, ఈవీఎం చారి, డైరెక్టర్లు బందూక్ లక్ష్మణ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తోడు దొంగలు : బీజేపీ ఎంపీ లక్ష్మణ్



**హైదరాబాద్,నవంబర్17 :** బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు తోడు దొంగలని.. ఎంఐఎం కబంధ హస్తాల్లో ఉన్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. శుక్రవారం మీట్ ది ప్రెస్‌లో ఎంపీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఎన్నికల తర్వాత కలుస్తాయన్నారు. బీజేపీ బీసీని సీఎం చేస్తామంటే.. బీసీలను అవమానించే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ బాధ్యత తాను తీసుకుంటానని ప్రధాని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని .. గుజరాత్, ఉత్తరప్రదేశ్‌ల అభివృద్ధి చేసి చూపుతామని హామీ ఇచ్చారు. కులం కాదు గుణం ముఖ్యమని కేటీఆర్ కూడా బీసీలను అవమానించే విధంగా మాట్లాడారన్నారు. బీసీ జనగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ కొన్ని సమస్యలు ఉన్నాయని... టెక్నికల్ ఇష్యూలు ఉన్నాయని తెలిపారు. రెడ్డి, చౌదరీలు కర్ణాటకలో బీసీలు... వైశ్యులు, బ్రాహ్మణులు కొన్ని రాష్ట్రాల్లో బీసీలు... వాళ్ళను బీసీలో చేర్చాలా? అని ప్రశ్నించారు. కేంద్రంలో మళ్లీ అధికారంలోకి ఉమ్మడి పౌర చట్టాన్ని తీసుకొచ్చేందుకు వర్క్ అవుట్ చేస్తామని ఎంపీ తెలిపారు.

## "గంగుల నీలెక్క నేను గుట్టలు మాయం చేశానా

### భూకబ్జాలు చేశానా,పేదల ఇండ్లు కూల్చి సంపాదించానా : బీజేపీ నేత బండి సంజయ్



**కరీంనగర్,నవంబర్17 :** మంత్రి గంగుల కమలాకర్‌పై బీజేపీ నేత బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ "గంగుల. నీలెక్క నేను గుట్టలు మాయం చేశానా భూకబ్జాలు చేశానా? పేదల ఇండ్లు కూల్చి సంపాదించానా తెలంగాణలో అత్యంత అవినీతిపరుడివి నువ్వే. కరప్షన్‌లో కరీంనగర్ టాప్ అని నిఘా నివేదికలే చెబుతున్న సోయి లేదా నీకు బి.ఫాం ఇవ్వకుండా సతాయించింది నిజం కాదా. నేను అధికారంలోనే లేను? నిరంతరం పోరాటాలే చేసిన. నేను అవినీతికి ఎలా పాల్పడతా... సోయిండే మాట్లాడుతున్నవా. బీజేపీ నన్ను గౌరవించింది. హెలికాప్టర్ ఇచ్చి రాష్ట్రమంతా ప్రచారం చేయిస్తోంది.. ఆ సంగతి నీకు తెల్వదా. అసలు నువ్వు? కరీంనగర్ ప్రజలకు ఒరగబెట్టిందేమిటి. రేషన్ కార్డు నీ చేతిలో పనే ఎందుకివ్వలేదు. వడ్ల కొనుగోలు నీ శాఖదే? అక్రమాలు ఎందుకు ఆపలేదు" అంటూ గంగుల కమలాకర్‌ను బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

## కాంగ్రెస్ హామీలు ప్రజలు ఎవరూ నమ్మే స్థితిలో లేరు : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**హైదరాబాద్,నవంబర్17 :** ఆరు గ్యారెంటల పేరుతో తప్పుడు కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నదని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఫైర్ అయ్యారు. సనత్ నగర్‌లోని సుభాష్ నగర్, సాయిబాబా నగర్, జై ప్రకాష్ నగర్, కైలాష్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలు అమలు చేయలేక అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులకే గ్యారెంటీ లేదు. అలాంటి రాష్ట్రానికి ఏం చేస్తుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. జరిగిన అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలు తిరిగి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారు. ఖచ్చితంగా మూడోసారి తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ యువకుల ప్రాణాలు తీసుకున్న కాంగ్రెస్ నాయకులు స్వాగతం

### కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు



**హైదరాబాద్,నవంబర్17 :** కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటించనున్నారు. పలు నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం నుంచి జయపుర వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా ఎయిర్‌పోర్ట్ సమీపంలో పోస్టర్లు, బ్యానర్లు వెలిశాయి. తెలంగాణ బిడ్డల ప్రాణాలు బలితీసుకున్న కాంగ్రెస నాయకులకు స్వాగతమంటూ వాటిలో పేర్కొన్నారు. రాహుల్ గాంధీతోపాటు తెలంగాణ అమరులు శ్రీకాంత చారి, వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య పలువురి ఫొటోలను బ్యానర్లలో ప్రచురించారు. పొలిటికల్ టూరిస్టు రాహుల్ గాంధీకి స్వాగతం. 10 హెచ్‌పీ మోటార్ వాడే రైతులు కాంగ్రెస్‌కి ఓటు వేస్తారు. ఆ మోటార్ వాడని రైతులు బీఆర్ఎస్‌కి ఓటేస్తారంటూ గుర్తుతెలియని వ్యక్తులు పోస్టర్లు అంటించారు. కాగా, తెలంగాణ ఉద్యమంలో జరిగిన బలిదానాలను కాంగ్రెస్ పార్టీ మరోసారి దారుణంగా అవమానించింది. సారీ అన్న ఒక్క మాటతో అమరుల ఆత్మలు ఘోషించేలా చేసింది. తెలంగాణ ఉద్యమంతో ఆటలాడిన నాటి కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నేత పీ చిదంబరం.. మరోసారి తెలంగాణ అమరుల త్యాగాలను పూచిక పుల్లలా తీసిపడేశారు. బలిదానాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించదని తేల్చి పడేశారు. ప్రజా ఉద్యమాల్లో ప్రజల మరణాలు సహజమని తేలిగ్గా చెప్పేశారు. 'ఆత్మహత్య అనేది దురదృష్టకర ఘటన. ప్రజా ఉద్యమంలో కొంతమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అందుకు సారీ. కానీ ఆ ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించదు' అని ప్రకటించారు. నిజానికి తెలంగాణ ఉద్యమంలో వందల మంది తెలంగాణ బిడ్డల ఆత్మహత్యలకు ఈ చిదంబరమే కారకుడు. 2009లో తెలంగాణ ఏర్పాటు ప్రకటన చేసి.. అంతలోనే సమైక్యవాదుల లాబీయింగ్‌కు భయపడి వెనక్కు తీసుకొన్నారు. ఈ రెండు ప్రకటనలు చేసింది చిదంబరమే. ఆయన ప్రకటన వల్లనే నిర్వేదంలోకి వెళ్లిన అనేకమంది తెలంగాణ ఉద్యమకారులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఆ బలిదానాలపై కనీస విచారం వ్యక్తంచేయకుండా 'సారీ' అన్న ఒక్క మాటతో తేల్చిపడేశారు. నిజానికి తెలంగాణ బిడ్డల ఆత్మహత్యలకు కేంద్రానికి ఎంత బాధ్యత ఉన్నదో.. చిదంబరానికి కూడా అంతే బాధ్యత ఉన్నది.

## కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ

- తెలంగాణను ఊడగొట్టి ఇక్కడి ప్రజలను 58 ఏండ్లు ఏడిపించిన పార్టీ
- 1969లో ఉద్యమం చేస్తే 400 మందిని కాల్చిచంపిన పార్టీ : ముఖ్యమంత్రి కేసీఆర్
- 3, 14 ఏండ్లు కొట్లాడితే తెలంగాణ ఇచ్చేందుకు ముందుకు

**కరీంనగర్,నవంబర్17 :** కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ అని, ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఇక్కడి ప్రజలను 58 ఏండ్లు ఏడిపించిన పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమం మొదలైనప్పటి నుంచి ఎన్నో విజయాలకు కరీంనగర్ గడ్డ కేంద్ర బిందువుగా ఉన్నదని సీఎం గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి, ప్రజలకు, వ్యక్తిగతంగా తనకు ఎన్నో విజయాలను అందించిన కరీంనగర్ గడ్డకు తాను శిరసు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు. 'ఈ సభ జరుగుతున్న ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్‌కు ఒక ప్రత్యేకత ఉన్నది. తెలంగాణ ఉద్యమ చరిత్రలో 2011, మే 17న మొట్టమొదటి సింహగర్జన సభ ఈ కాలేజీ వేదికగానే జరిగింది. తెలంగాణ రాష్ట్రం తీసుకరాకపోయినా, ఉద్యమాన్ని విరమించినా నన్ను రాళ్లతో కొట్టి చంపండి అని నాడు జరిగిన సభలో నేను చెప్పిన. ఆ సభకు ఎవరూ ఊహించనంత మంది వచ్చి జయప్రదం చేశారు. గంగుల కమాలకర్ చెప్పినట్లు దళితబంధు, రైతుబంధు, రైతు బీమా లాంటి అనేక మంచి కార్యక్రమాలను కరీంనగర్ వేదిక నుంచే ప్రారంభించుకున్నాం. తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ ప్రజలకు, వ్యక్తిగతంగా నాకు అనేక విజయాలను అందించిన ఈ కరీంనగర్ మట్టి నేను శిరసు వంచి నమస్కరిస్తున్నా' అని చెప్పారు. 'కాంగ్రెస్ పార్టీ దోకాబాజ్ పార్టీ. ఉన్న తెలంగాణను ఊడగొట్టి మనలను 58 ఏళ్లు ఏడిపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. 1969లో ఉద్యమం చేస్తే 400 మందిని కాల్చిచంపిన పార్టీ. 2004లో మనతో పొత్తుపెట్టుకుని రాష్ట్రంల, కేంద్రంల అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత ఆర్నెల్లకో, ఏడాదికో తెలంగాణ ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు దోకా చేశారు. 13, 14 ఏండ్లు కొట్లాడితే తెలంగాణ ఇచ్చేందుకు ముందుకొచ్చారు. తర్వాత మళ్లీ వెనుకకు పోయారు. అంతేగాక టీఆర్ఎస్ పార్టీని చీల్చే ప్రయత్నం చేశారు. దాంతో కేసీఆర్ శవయాత్రనో, తెలంగాణ జైత్రయాత్రనో ఏదో ఒకటి జరగాలని నేను ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన. ఆ దీక్ష కూడా ఈ కరీంనగర్ గడ్డనే వేదికైంది. నన్ను అలుగునూ చౌరస్తాలో అరెస్టు చేసి ఖమ్మం జైల్లో పెట్టారు. ఇలాంటి అనేక ఉద్యమ ఘట్టాల్లో ప్రథమ స్థానంలో ఉండేది కరీంనగర్ మట్టి, కరీంనగర్ గడ్డ' అని సీఎం కరీంనగర్ నేలపై తనకున్న అపారమైన ప్రేమను చాటుకున్నారు. 'ఇక్కడి నుంచే ఉద్యమం మొదలైంది కాబట్టి ఇక్కడ నేను రెండు విషయాలు చెప్పదల్చుకున్నా. ఒక దేశమైనా, రాష్ట్రమైనా బాగుందా.. లేదా..? అని చూసేందుకు రెండు కొలమానాలు ఉంటాయి. అందులో ప్రధానమైనది తలసరి ఆదాయం. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు తలసరి ఆదాయంలో దేశంలో మన ర్యాంకు పంతొమ్మిదో, ఇరవైయ్యో ఉండె. పదేళ్ల బీఆర్ఎస్ పాలన తర్వాత నా తెలంగాణ 3.18 వేల తలసరి ఆదాయంతోటి దేశంలోనే నెంబర్ 1గా ఉన్నది.

## తెలంగాణ కోసం పదేళ్లుగా కష్టపడ్డా



పొలం ఎలా పారుతది అంటే 10 హెచ్‌పీ మోటార్ పెట్టుకోవాలని అంటుండు. దానికి సొమ్ము ఎవ్వడు ఇవ్వాలా.. నీ అయ్యా ఇవ్వాలా.. 30 లక్షల మోటార్లు ఎవరు మార్చాలా.. నోట్లకెల్లి ఉట్టిగా మాట్లాడితే అయిపోతదా.. నెత్తా కత్తా.. ఏది పడితే అది మాట్లాడితే ఎట్ల.. ఇది వాళ్ల వైఖరి అని కేసీఆర్ తెలిపారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఉత్తమమైన మనిషి.. ప్రజల ఫీలింగ్ ఉన్న మనిషి అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశంసించారు. ధర్మారెడ్డి ఉత్తమమైన మనిషి, ప్రజల ఫీలింగ్ ఉన్న మనిషి. ఆయన ఎవరి తెరుగు పోయేటోడు కాదు. నియోజకవర్గం పనే అడిగే వ్యక్తి. వ్యక్తిగత పనులు అడగలేదు. చలివాగు ప్రాజెక్టు కావొచ్చు, కాలువలు కావొచ్చు. దేవాదుల నీళ్ల విషయం కావొచ్చు. ఎస్సారెస్పీ నీళ్ల విషయం కావొచ్చు. ఇవే నాతో మాట్లాడిండు తప్ప వ్యక్తిగత పనులు అడగలేదు. ఇలాంటి మంచి అభ్యర్థిని గెలిపిస్తే రైతుబంధు 16 వేలు అయితది.. 24 గంటల కరెంట్ ఉంటది.. అన్ని విధాలా పరకాల అభివృద్ధి జరుగుతది. పరాకల అభివృద్ధి విషయంలో ఏం కావాలంటే అది చేసి పెట్టే బాధ్యత నాది. వేరోడు వస్తే మళ్లీ ఆగమాగం అవుతది. పాలిచ్చే బర్రెను అమ్ముకొని దున్నపోతును తెచ్చుకున్నట్లు అవుతది. లేనిది మెడకు తుండ కట్టుకున్నట్టు అవుతది. ఏది సమంజసం..? ఏది న్యాయం..? ఏ వైపు పోతే మంచిదని ఆలోచించాలి. మీ భవిష్యత్ మీ చేతుల్లో ఉంటది కాబట్టి నిర్ణయం చేస్తే మంచిది అని కేసీఆర్ సూచించారు. గతంలో తండాలను పంచాయతీలు చేసింర్రా..? ఎన్నేండ్లు కొట్లాడినా చేయలేదు. చివరకు బీఆర్ఎస్ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసింది. మీరు మంచి వస్త్ర పరిశ్రమ తీసుకొచ్చారు.. కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్కు ఇక్కడకు రావడం చాలా సంతోషం. చాలా మంది మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ధర్మారెడ్డి చెబుతుండ్రు. నిజంగా చాలా లాభం జరుగుతది. పరకాలకు ఏదో కోర్టు అడిషనల్‌గా అవసరం ఉంది. మీరు అనుకుంటే అయ్యే పని అంటున్నడు. అదే అయ్యే పని అయితే పరకాలలో పెట్టిస్తా తప్పకుండా. న్యాయవాద మిత్రులకు మనవి చేస్తున్నా. హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో మాట్లాడి కోర్టు తెప్పించే ప్రయత్నం చేస్తాను అని కేసీఆర్ హామీ ఇచ్చారు.

## బొందల గడ్డ కరీంనగర్‌ను సిఎం అద్భుతంగా తీర్చిదిద్దారు : గంగుల



**హైదరాబాద్,నవంబర్17:**బొందల గడ్డగా ఉన్న కరీంనగర్‌ను సీఎం కేసీఆర్(అఓ అఖీ) కోట్లాది రూపాయలు వెచ్చించి గొప్పగా అభి వృద్ధి చేశారని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగులకమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. తెలంగాణ రాకముందు కరీంనగర్ ఎట్లా ఉందో ఇప్పుడు ఇలా ఉందో చూడాలి. కేసీఆర్ లేని తెలంగాణఊహించలేం.కాంగ్రెస్ దరిద్ర పాలనలో అన్ని విధాలా మోసపోయామన్నారు. సమైక్యపాలనలోఆడబిడ్డలు నీళ్లకోసం అరిగోస పడ్డారన్నారు.మానేరు డ్యాం ఎండి పోతే బోరింగు కొట్టి కొట్టి జబ్బలు నొచ్చినా కానీ బిందె నిండకపోయేది. సీఎం కేసీఆర్ వచ్చాక నీటి కొరత తీరిందన్నారు. మండుటెండల్లో సైతం చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయని చెప్పారు. తెలంగాణ వ్యతిరేక శక్తులు ఏకమయ్యాయి. సీఎం కేసీఆర్ మరోసారి సమర శంఖం పూరించాలన్నారు.దొంగల చేతిలో తెలంగాణను పెట్టొద్దన్నారు. కరీం నగర్‌లో అన్నిస్థానాల్లోనూ బీఆర్ఎస్‌ను గెలిపిస్తామన్నారు.

## కాంగ్రెస్ పాలనలో భూ కబ్జాలు, దందాలు, పైరవీకారులదే హవా

### కాంగ్రెస్ వస్తే మళ్లీ కష్టాలు కొనితెచ్చుకున్నట్లే

### వచ్చే రోజుల్లో మరింత అభివృద్ధి

### కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనను ఎవరూ మర్చిపోవద్దు : సిఎం కెసిఆర్

**కరీంనగర్,నవంబర్17 :** పైరవీకారులు, దళారీలు, భూకబ్జాల దందాతో కాంగ్రెస్ వస్తుంది.. దయచేసి రైతులు అప్రమత్తంగా ఉండాలి అని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని గంగుల కమలాకర్‌కు మద్దతుగా ప్రసంగించారు. ధరణి పోర్టల్ ద్వారా అద్భుత ఫలితాలు వచ్చాయి. భూముల పంచాయితీలు తగ్గాయి. మునుపటి లాగా పైరవీకారులకు, దళారులకు ఆస్కారం లేకుండా పోయింది. రైతుబంధు డబ్బులు ధరణి పోర్టల్ ద్వారా మీ ఖాతాలో వచ్చి పడుతున్నాయి. మీరు పెట్టుబడికి వాడుకుంటున్నారు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ ధరణి రద్దు చేస్తామని మాట్లాడుతోంది. ధరణి రద్దు చేస్తే అడ్డగోలుగా లంచాలు, పైరవీకారులు, దళారులు. కాంగ్రెస్‌కు అధికారం వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తరట. మరి రైతు బంధు డబ్బులు ఎలా వస్తాయి. మళ్లా పైరవీకారులు, దళారులు.. మళ్లీ మొదటికి వస్తది అని కేసీఆర్ తెలిపారు. వడ్లు పండించడంలో తెలంగాణ పంజాబ్‌ను దాటిపోయి దేశంలో నంబర్ వన్ అయిందని కేంద్రం ప్రకటించింది. పంటలు దిగుబడి పెంచి, ఆదాయం పెంచి పేదలను ఆదుకుంటూ ముందుకు పోతుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డు పడుతున్నారు. రైతు లోకం సిరీయస్‌గా ఆలోచించాలి. రాష్ట్రాన్ని ఆర్థికంగా పటిష్టం చేశాం. వ్యవసాయాన్ని పటిష్టం చేశాం. రైతుల ముఖాలు వెలుగుతున్నాయి, అప్పులు తీరిపోయాయి. దళారీల బాధ తప్పింది. పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. చెట్లు నరుడుకు తప్ప గతంలో చెట్లు నాటారా..? కరీంనగర్‌లో ఒకప్పుడు అడవి ఉండే.. మొత్తం అమ్మేసి కరగనాకేసింర్రు.

# పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీల వ్యూహాలు

ఐదురాష్ట్రాల ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ మొదటి వారంలోనే ముగియనున్నది. ఐదు రాష్ట్రాల్లోనూ నవంబర్ నెలాఖరు లోపే పోలింగ్‌ను ముగించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. బహుశా, డిసెంబర్‌లో ప్రారంభ మయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ఒక కీలకమైన ఎజెండాను మోదీ సర్కార్ నిర్ణయించు కుని ఉండవచ్చు. అంతకుముందే ప్రభుత్వ ఎజెండా ఏమిటన్నది ప్రజలు నిర్ణయించాలి. ప్రధానంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించే లక్ష్యంగా బిజెపి ఎన్నికల వ్యూహంతో ముందుకు సాగే అవకాశం ఉంది. అయితే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా బిజెపి మేకపోతు గాంభీర్యంతో ముందుకు సాగడం ఖాయం. అయితే ఎన్నికల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎక్కడా ప్రతిఫలించడం లేదు. రైతుబంధు దుబారాను చర్చించడం లేదు. రూపాయికి కిలో బియ్యం ఇవ్వడమే దారుణమంటే.. ఇంకా సన్నబియ్యం ఇస్తామని ఆకట్టుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ కన్నా ఆసుపత్రులను అభివృద్ధి గురించి పట్టించు కోవడం లేదు. ఇలా తెలంగాణ సమస్యలే కాదు దేశ సమస్యలు అస్సలు చర్చకు రావడం లేదు. పార్లమెంటులో ప్రజల సమస్యలను చర్చించే ఆనవాయితీని మోడీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించలేదు. జిఎస్టీ ద్వారా వస్తున్న బాధలు పట్టించుకోవడం లేదు. ఎక్కడికక్కడ జిఎస్టీపై ఇకనుంచి చర్చ జరగాలి. జిఎస్టీతో జరుగుతున్న వాతలపైనా చర్చించాలి. వివిధ రంగాల ద్వారా ప్రజలపై ఎలా భారం పడుతుందో చర్చించాలి. విపక్షాలు కావచ్చు..ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు కూడా దీనిపై ప్రజల్లో చర్చ చేయాలి. అయితే ఇదే ఒక్కటే కాదు అనేక అంశాలపై ఈ ఎన్నికల ద్వారా చర్చించి.. రేపటి పార్లమెంట్ ఎన్నికల వరకు అన్ని అంశాలపై చర్చ జరిగేలా చేయాలి. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఎలావున్నా ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టి ఇప్పటికే వచ్చే వేసవిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపైనే ఉన్నదని చెప్పక తప్పదు. ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, నిర్వహణను ఆయన ఇప్పటికే మోదీ కేంద్రీకృత ఎన్నికలుగా మార్చారు. అందువల్ల ఆయా రాష్ట్రాల్లో కలుగుతున్న అనర్థాలను చర్చించాలి. ఎక్కడిక్కడ బిజెపి నేతలను నిలదీస్తూ వారి అభిప్రాయాలను కూడగట్టాలి. ఇలా ఎన్నికల్లో ప్రజల బాధలను ప్రభుత్వానికి ఎజెండాగా చేయాలి. ప్రస్తుత ప్రచార సరళిని సార్వత్రిక ఎన్నికల వరకూ కొనసాగించాలి. కేంద్రం అనుస రిస్తున్న దుర్మార్గ నిర్ణయాల విషయంలో మోదీని ఢీకొనడంపై దృష్టి మరింతగా సారించాల్సి ఉంది. ఐదు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలకు ఒక వేళ విజయాలు లభించినా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆయా అంశాలపై వాటి వైఖరి ఏంటన్నది నిలదీయాలి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఈ అయిదు రాష్ట్రాల్లో ఓడిపోయింది. ఉత్తర భారతంలో హిందీ ప్రాంతాలైన మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం హస్తగతం చేసుకుంది. తెలంగా ణలో కేసీఆర్ రెండవసారి అధికారానికి వచ్చారు. మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్‌నే యథాప్రకారం విజయం వరించింది. 2018లో మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్‌లలో అంతకు ముందు 15 సంవత్సరాలుగా అధికారం లో ఉన్న బీజేపీని ఓడించినందుకు, రాజస్థాన్‌లో అధికారంలోకి వచ్చినందుకు కాంగ్రెస్ తనకు తిరుగులేదని భావించింది. కానీ మధ్యప్రదేశ్‌లో అధికారన్ని కాంగ్రెస్ నుంచి బిజెపి హస్తగతం చేసుకుంది. ఈ క్రమంలో మోడీ ఘన విజయాలపైన కాకుండా మోడీ వైఫల్యాలను ప్రజలు ఎజెండాగా చేసుకోవాలి. అప్పుడే మోడీ కళ్లు తెరిచి ప్రజలవైపు చూస్తారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం లోక్‌సభ ఎన్నికలపై తప్పకుండా పడుతుంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీకి, ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలను కత్తిమీద సాములా ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావాలి. ప్రజలు తమ కట్టిన పన్నులతో అధికారంలో ఉన్న వారు సరదాలు తీర్చుకునే దుస్థితి పోవాలి. బీజేపీకి ఎప్పటిలా మోదీ ఆకర్షణ, జాతీయ వాదం, హిందూత్వ, డబుల్ ఇంజన్ సర్కార్‌తో పాటు ప్రతిపక్షాల అవినీతి, కుటుంబ పాలనపై విరుచుకుపడడం ప్రధాన అస్త్రాలుగా ఉన్నాయి. తాజాగా మహిళా రిజర్వేషన్‌ను ఉపయోగించుకోవడానికి కూడా ప్రయత్నిస్తోంది. ప్రజలు చైతన్యం కాకుంటే పాలకులు ఎప్పుడూ స్వారీ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలో తాము కోల్పోయిన ఓబీసీ, దళిత, ఆదివాసీ, మైనారిటీ ఓటు బ్యాంకును తిరిగి పొందేందుకు కాంగ్రెస్ ఒక పథకం ప్రకారం ప్రయత్నిస్తోంది. కులగణన అంశాన్ని ఆధారంగా అందలం ఎక్కాలని చూస్తోంది. బిహార్‌లో కులాల ఆధారంగా జరిగిన సర్వే ప్రకటించిన తర్వాత దేశంలో కాంగ్రెస్‌కు ఒక బలమైన సైద్ధాంతిక భూమిక లభించింది. మోదీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును మోదీ ఆమోదింపజేశాక,మహిళా ఓటు బ్యాంక్ దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో ప్రతిపక్షాలు తమ వ్యూహాన్ని మరింత పటిష్ఠం చేసుకునే అవకాశాన్ని కులగణన ద్వారా పొందాలని చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో దీనిని జాతీయ ఎజెండా చేయాలని ప్రయత్నిస్తున్నాయి. హిందూత్వ ప్రభావ పరిధిలోంచి ఆయా కులాలు బయట పడకుండే చూడాలన్నది మోదీ నాయకత్వంలోని బీజేపీ లక్ష్యంగా ఉంది. కులగణన ద్వారా హిందువులు విభజనకు గురికాకుండా ఐక్యం చేయాలన్నది మోడీ ఆలోచన. దానిని గండికొట్టి లబ్దిపొందాన్నది కాంగ్రెస్ ఎజెండా. అయితే కులాల అస్తిత్వాన్ని, వాటికి లభిస్తున్న అవకాశాలను ఒక చర్చనీయాంశంగా మార్చి తమకు అనుకూలంగా మార్పు చేసేందుకు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఒక రకంగా ప్రతిపక్షాల ఎజెండా బీజేపీ హిందూత్వ వాదానికి ఒక సవాల్ లాంటిదనే చెప్పలి. కాంగ్రెస్ విషయానికి వస్తే కర్ణాటక ఎన్నికల్లోనే సామాజిక న్యాయాన్ని తన అస్త్రంగా ఉపయోగించుకుంది. అదే అస్త్రాన్ని ఇప్పుడు జాతీయ స్థాయిలో ఉపయోగించుకునేందుకు వ్యూహరచన చేస్తోంది. కులజనగణన నిర్వహించాలని కాంగ్రెస్ తాజాగా డిమాండ్ చేయడం అందులో భాగమే. మహిళా రిజర్వేషన్‌లోనూ ఓబీసీలకు సైతం కోటా కావాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనాభాకు తగ్గట్లుగా ఆయా వర్గాలకు హక్కులు లభించాలని డిమాండ్ తెరపైకి తేవడంలో కాంగ్రెస్ ఓటుబ్యాంక్ రాజకీయం దాగివుంది. ఇలా కాకుండా ప్రజలు సాధారణంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య వంటివి చర్చించడం లేదు.

# జాతీయ జంతువు సంరక్షణ సామాజిక బాధ్యత

## నవంబర్ 18... జాతీయ జంతువుగా పులిని స్వీకరించిన దినం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులులు మనగడను ప్రశ్నార్థకముగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది.

1972 నవంబర్ 18 వ తేదిన భారత జాతీయ జంతువు గా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరుకు బరువు ఉంటుంది. సుమారు 5 మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటి మీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు.



పెద్ద పులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమ తుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాం తం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువు లుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతోకూడిన దట్టమైన అడవి అయ్యి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మన దేశంలో రాయల్ బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి (పాన్థెర టైగ్రిస్) ఫెలిడే కుటుంబానికి చెందినదిబీ పాన్థెరా తరగతికి చెందిన నాలుగు పెద్ద పిల్లులలో ఇది ఒకటి. భారతదేశం ప్రపంచంలో కెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో, భారత దేశంలోనే ఉన్నాయి.

పూర్వకాలములో పులులు ఎక్కువగా వుండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరువైంది అనటంలో ఎటువంటి సందేహము లేదు. పులులను వేటాడటానికి , స్మగ్లింగ్ చేయటానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవి గా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు వున్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు వున్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆదారాలు లేవు.

పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయటం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మేడలో వేసుకోవటం రాచరికానికి హెరీదాగా భావించేవారు. మొఘల్ చక్రవర్తులలో అక్బర్ కు పులుల వేట అంటే చాలా ఇష్టం. పులుల్ని వేటాడటం అనేది రాచరికపు హుందాతనానికి దర్పణంగా భావించేవారు. జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. రాజులు, జమీందారులు పూర్వం వేటను వినోదంగా భావించేవారు. గ్రామాల్లోకి వచ్చే పులులను వేటగాళ్ళు కాపుకాసి మట్టుబెట్టేవారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవటం వలన, ఇలాంటి వేటల వలన కారణాలే మయితేనేం నేడు పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. చాల రకాల పులులు ప్రస్తుతం విలుప్తమై పోయాయి. కొన్ని రకాల పులులు విలుప్తమయే ప్రమాదస్థితిలో జీవిస్తున్నాయి. పులి రాజసానికి, ఠీవికి పేరు. దాని కళ్ళలోని స్ఫురద్రూపం, నడకలో గాంభీర్యం చూస్తేనే వణుకు పుడుతుంది. పులి మన జాతీయ జంతువు. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీదా, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయాదేశాల మస్కట్ లుగా కూడా రూపొందిస్తునారు.

అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల, వేటగాళ్ళ వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరంలో లెక్కల ప్రకారం 3200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్ద సైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి యుంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు.

సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నో రకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలననే పులుల సంరక్షణ చాలా ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి.

భారత్, నేపాల్, టర్కి భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచ వ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. పులులు అధికంగా జీవిస్తున్న దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నది. మన దేశంలో పలు 47 అభయారణ్యాలు ఉన్నాయి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411గా ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా ఉన్న పులుల సంఖ్య 2014 నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకు పైగా పెరిగింది. 2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి. పెద్దపులులు గతంలో దట్టమైన అరణ్యాల్లోనే ఉండేవి. మనుషుల జాడ ఉంటే మకాం మార్చేవి. కొన్నాళ్లుగా పులుల సంతతి పెరుగుతోంది. అదే సమయంలో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ క్రమంలో ఆవాసం కోసం అటవీ శివారు ప్రాంతాలకు అంటే జనావాసాల సమీపానికి పులులు వచ్చేస్తున్నాయి. అడవుల పెంపకం పై దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**‘ ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, “ నేటి కథ” శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# బంధాలు బాధ్యతలు



అది ఒక పల్లెటూరు. పేరు రాజనగరం. ఆ ఊళ్ళో ఒక గృహస్థు. ఆయన పేరు శంకర్. భార్య పేరు శివాని. వాళ్లకి ఐదుగురు సంతానం నల్గురు కొడుకులు,ఒకబిడ్డ. శంకర్ ప్రభుత్వ ఉద్యోగి. పక్క ఊళ్ళో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. రాజనగరంలో కొంత భూమి,స్వంత ఇల్లు ఉన్నాయి. పిల్లల్ని ఉన్న ఊళ్ళో పదవ తరగతి వరకు చదివించి ఉన్నత చదువులకి దగ్గర్లో ఉన్న ఒక చిన్న పట్టణానికి పంపిస్తూ ఉన్నాడు ఒకరి వెనుక ఒకరిని శంకర్ సార్.

ఆ ఐదుగురు కూడ ఒక చిన్నగది అద్దెకి తీసుకొని సమయాన్ని చక్కగ వినియోగించుకొని ఒక్కొక్కరు ఒక్కో సబ్జెక్ట్ లో ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకుని తమ తమ చోట్లలో ఉన్నరు. అందరూ ప్రతి దసరా నవరాత్రులలో ఎండాకాలం సెలవుల్లో రావాలని తల్లి కోరిక. కానీ ఉద్యోగంలో ఒత్తిడి,సెలవులు దొరకక,పిల్లల చదువులు ఇట్ల ఎవరికి వారు వీలైనప్పుడు మాత్రమే ఒకరోజు కోసం తల్లితండ్రుల దగ్గరికి వచ్చిపోతుండే. ఒక్కోసారి ఏడాది కూడా గడిచిపోయేది

అట్లా ఆ ఐదుగురు పిల్లల మధ్య దూరాలు పెరిగి ఆప్యాయతలు కరువైనయి

తల్లికి ఈ విషయంలో చాలా బాధగా ఉంటుండే. తండ్రికి మాత్రం ఎటువంటి చింతా లేకుండేది. ఎందుకంటే ఆయనకి ముందు నుంచి తనకి తానే పెట్టుకున్న కొన్ని కఠిన నిర్ణయాలు ఉండేది. అవే కరెక్ట్ అనే ఆయన వాదనకి ఊళ్ళో ఎదురు ఎవరూ చెప్పలేదు. చివరిదాకా ఆయనకి అట్లాగే గడిచింది.

కాలమెప్పుడూ ఒకలాగ ఉంటుందా! ఉండదు కదా!చూస్తుండగానే శంకర్ దంపతులిద్దరికీ కాళ్ళు నడవరాక, కళ్లు సరిగా కనిపించక,చెవుల వినికిడి శక్తి సన్నగిల్లి చాలా ఇబ్బందిగా ఉండసాగింది.ఇంట్లో కూడా వసతులు ఎక్కువ లేవు. వసతులేర్పాటు చేసుకోవడం ఆ పల్లెటూళ్ళో అందరిముందు డబ్బు ఉన్నట్టు ప్రదర్శించడమే అన్న ఒక సిద్ధాంతంతో శంకర్ సారు ఉండేది. పిల్లలు, భార్య నచ్చచెప్పే ప్రయత్నం చేస్తే వాళ్ల పైకి అరవడం వల్ల ఎందుకోగానీ ఆ ఊళ్ళో శంకర్ గారంటే అందరికీ ఉన్న గౌరవం వల్ల ఎప్పుడూ ఇంట్లో ఊళ్లోని ఎవరో ఇద్దరు ముగ్గురు కూచుండి మాట్లాడుతుండడం వల్ల పిల్లలు, భార్య ఆయనకు ఎదురు చెప్పితే గౌరవం పోతుందని వాదించేవారు కాదు.

వెనకటి కాలంలోని ఆ పెద్దభవంతిలో వంటిల్లు ఒకచోట, ఊరంతా నల్లానీళ్ళ సౌకర్యం ఉంటే అదికూడా పెట్టించుకోక బావి నీరు మాత్రమే వాడుకోవడం, స్నానాల గది ఇంకోవైపు, పాయిఖాన పోవాలంటే మూడు తలుపులు తీసుకొని పెరట్లో ఎక్కడో మూలగా ఉంటుంది అది అక్కడికి పోవాలి. పడుకునే గది ఇంకా దూరం ఇట్ల అసలు ఏ ఒక్క వెసులుబాటు ఉండదు ఆ ఇంట్లో. ఇంక ఆ ఇంట్లో తిరుగులేని మాటతో ఆ ఊళ్ళో వాళ్ళనే కాదు,భార్య పిల్లలు,చుట్టాలు, శంకర్ సార్ అత్తగారి వైపు వాళ్ళు, తోటి టీచర్లు అందరూ భయముతోనో భక్తితోనో తెలియకుండానే విధేయులుగా ఉంటుండే.

శంకర్ సార్ తన పిల్లలు ఐదుగురికి తమ వృద్ధాప్యపు అవస్థలు లాండ్ ఫోను ద్వారా తెలియజేశాడు. ఊళ్ళో అందరూ మొబైల్ వాడుతున్నా, ఆ ఇంట్లో ఇంకా లాండ్ ఫోనే ఉంది. పెద్ద కొడుకు తన పిల్లల చదువు ఇప్పుడు ముఖ్యమైన దశలో ఉంది తల్లితండ్రుల బాధ్యత తను తీసుకోలేని పరిస్థితి అన్నడు. రెండో వాడు ఉంచుకుంట అంటే తండ్రికి పెద్ద కొడుక్కి చెడ్డ పేరు తేవద్దు అన్న భయం. మూడో కొడుకు మీ ఇష్టం ఉంటే ఉండండి అన్నడు. నాలుగో వాడు అదే మాట అన్నడు. కూతుర్ని మీ దగ్గర ఉంటాము అని అడిగే ఆచారాలు ఇంకా బలంగా లేవు కదా మన వ్యవస్థల్లో.

అప్పుడు ఎన్నో ఏళ్ల తర్వాత తను తప్పుగా ప్రవర్తించినట్టున్న అన్న ఆలోచన కలిగింది శంకర్ సారుకి. అప్పటికి ఒకరిద్దరు దగ్గరి స్నేహితులు చెప్తూనే ఉన్నరు మాస్టారూ మీకు పెన్షన్ వస్తుంది పొలాల ఆదాయం వస్తుంది ఆ డబ్బు పిల్లలకి ఇవ్వక ముందు మీరు మీకు అన్నీ సౌకర్యాలు అందుబాటులో ఉండేలాగా ఇంటిని చక్కగ మల్చుకొండి అని కానీ. . తను వినక నిరాడంబరత అని ఒక పిచ్చి నమ్మకంతో భార్యని ఇన్నేళ్ళు కష్ట పెట్టడమే కాదు పిల్లలు కూడా బహుశా ఏ వసతులు లేవని తన చాదస్తాన్ని వేలెత్తి చూపలేక ఇంటినుంచి దూరంగా ఉన్నరని అర్థమైంది.

కానీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చివరికి అదే ఊళ్ళో ఒక రెండు గదులు అన్ని వసతులున్నది చూసుకొని అందులోకి మారి ఒక వంటమ్మాయిని పెట్టుకొని తమ పొలం చేసే ఆసామీని రాత్రి పూట పడుకోవడానికి వచ్చే ఏర్పాటు చేసుకున్నారు. ఊళ్ళో ఉన్న డాక్టరు ఎప్పుడంటే అప్పుడు ఇంటికి తన దగ్గరున్న కాంపౌ డర్ ను పంపేది. తల్లిని మాత్రం పిల్లలుదగ్గర లేని ఒంటరితనం బాధించేది. అందుకే పిల్లలకి మంచి చదువు సంస్కారం ఇవ్వటమే కాదు ఖచ్చితంగా యాడాదిలో మూడు నాలుగు సార్లు ఊళ్ళో ఉన్న తలితండ్రుల దగ్గరికి పోవుడు, ఉండుడు వారి సాధక బాధకాలు చూడడం గట్టిగ చెప్పి అలవాటు చేయాలి. పిల్లలు తల్లిదండ్రుల్ని తమ దగ్గరా ఉండమని చెప్పే స్వతంత్రం ఇవ్వగలగాలి. తలా కొన్ని రోజులు ఉంచుకోవడం వల్ల అందరికీ అన్ని రకాల అనుభవాలు తెలుస్తాయి. పిల్లలకి అన్ని తరాల అవసరాలు ఏమిటివి అనే ఒక అవగాహన వస్తుంది. ప్రతి ఊళ్ళో,ఇంకా చాలాచోట్ల ఇట్లాంటి గృహస్థులు ఉంటరు కదా!వారి మూర?త్వానికి నిరాడంబరం ముసుగు వేసుకొని. కాలం,పరిస్థితుల ప్రకారం మారడమే అసలైన మంచి జీవితం.

**భోజన్నగారి అనసూయ.**
**నిజామాబాద్99898 22494.**

# అధికారంలోకి వస్తే కులగణన చేపడతాం

## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ

**హైదరాబాద్,నవంబర్17 :** ముందుగా తెలంగాణలో బీఆర్‌ఎస్ సర్కార్‌ను.. ఆ తర్వాత దేశంలో బీజేపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించటమే కాంగ్రెస్ లక్ష్యమని ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. కాంగ్రెస్ కొట్టిన దెబ్బతో తెలంగాణవైపు బీజేపీ చూసే పరిస్థితి లేకున్నా.. వెనకుండి బీఆర్‌ఎస్‌ను నడిపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలో సుడిగాలి పర్యటనలు చేశారు. కేసీఆర్ సర్కార్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ.. కాంగ్రెస్ హామీలను వెల్లడిస్తూ ప్రచారం సాగించిన రాహుల్... తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ ప్రచార జోరు పెంచింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి ఆ పార్టీ అగ్ర నాయకత్వం వరుస కట్టగా.. ఒకే రోజు మూడు నియోజకవర్గాల్లో రాహుల్ గాంధీ పర్యటించారు. ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్.. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నేరుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చేరుకున్నారు. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లుకు మద్దతుగా రోడ్‌షో నిర్వహించిన రాహుల్.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నిస్తున్న బీఆర్?ఎస్? విమర్శలను తిప్పికొట్టారు. కేసీఆర్ చదువుకున్న పాఠశాల, కళాశాల కట్టిందే కాంగ్రెస్ అన్నారు. రాష్ట్రంలో దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య పోరాటం జరుగుతోందని రాహుల్? గాంధీ ఆరోపించారు. మీరంతా ప్రజల తెలంగాణ స్వప్నాన్ని చూడాలనుకుంటే.. మీ ముఖ్యమంత్రి మాత్రం ఒక కుటుంబ స్వప్నాన్ని నెరవేర్చారని ఎద్దేవా చేశారు. కేసీఆర్? అవినీతి తెలంగాణలో ఎక్కడికెళ్లినా కనిపిస్తోందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పరిస్థితిని తన కళ్లతో చూశానని తెలిపారు. రూ.లక్ష కోట్లను దోచుకున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రజల నుంచి ఎంత దోచుకున్నాడో.. ప్రతిపైసా లెక్కతీసి, తెలంగాణలోని పేద ప్రజల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. అనంతరం వరంగల్ జిల్లా నర్సంపేటకు చేరుకున్న రాహుల్ కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డితో కలిసి రోడ్‌షో నిర్వహించారు. రాహుల్ రోడ్‌షోకు నియోజవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను మొదటి మంత్రివర్గ భేటీలోనే తమ ప్రభుత్వం అమలు చేస్తుందని రాహుల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చి.. కంప్యూటరీ కరణ అంటూ 2 లక్షల మంది రైతులకు చెందిన భూములను లాక్కున్నా రని రాహుల్ మండిపడ్డారు. మంత్రివర్గంలో బాగా ఆదాయం వచ్చే శాఖలను ముఖ్యమంత్రి తన కుటుంబసభ్యులకు కేటాయించారని అన్నారు. దళితబంధు పథకంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు రూ.3 లక్షల చొప్పున వసూలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ పాల న సాగిస్తున్నారని.. కాంగ్రెస్ హయాంలో బడుగు, బలహీనవర్గాల పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

# కృష్ణాతీరంలో ఎత్తిపోతలకు గండి

## క్రమంగా తగ్గుతున్న ఆయకట్టు

## అధికారులు పట్టించుకోవడం లేదంటున్న రైతులు

**మహబూబ్‌నగర్,నవంబర్17 :** కృష్ణానదీ తీరంలో ఉన్న ఎత్తిపోతల పథకాల కింద ఆయకట్టు క్రమేపీ తగ్గుతోంది. కాలువల పూడిక తీత పనులు పూర్తి కావడం లేదు. దీంతో రైతులు నీరు మళ్లించు కోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ప్రస్తుతం అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని రైతులు తెలిపారు. అన్ని ఎత్తిపోతల పథకాలు గతంలో ఐడీసీ అధికారుల పర్యవేక్షణలో ఉండేవి. ఉన్నత స్థాయి అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. పర్యవేక్షణ లేకుండా పోవడంతో పథకాల అధ్యక్షులు చేసిందే పని అన్నట్లు తయారైంది. పథకాల నిర్వహణ స్వచ్ఛంద సంస్థలు పరిశీలించేవి .ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. ఎత్తిపోతల పథకాల కాలువలకు లైనింగ్ ఏర్పాటు చేయాలని 2015లో అధికారులు రూ.2.28 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. పలు మార్లు అధికారులతో మాట్లాడినా పట్టించుకోవడం లేదని మడుమాల్ పథకం అధ్యక్షుడు శంకరలింగం చెప్పారు. డ్రాపులకు తూములు బిగించలేదన్నారు. వేతనాలు రావడం లేదని ఉపాధిహామీ కూలీలు పనిచేయడానికి ముందుకు రావడం లేదన్నారు. చాలా మంది రైతులు నది నుంచి పైపులైన్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు కాలువలను పట్టించుకోవడం లేదు. గతంలో ఒక్కొక్క పథకం కింద వెయ్యి ఎకరాలకు పైగా ఉండే ఆయకట్టు వందల ఎకరాలకు పరిమితమైంది. చాలా కాలువల్లో జమ్ము మొలిచి నీరు ముందుకు కదలడంలేదు. పెద్ద కాలువ నుంచి పొలాలకు నీరందించే పిల్ల కాలువలకు డ్రాపులు చాలాచోట్ల పాడైపోయి నీరు వృథా అవుతున్నాయి. కృష్ణా, మాగనూరు మండలాలలో ఐదు ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. అన్నిచోట్లా ఇదే పరిస్థితి నెలకొంది. రెండేళ్ల క్రితం పథకాలకు మరమ్మతులు చేసినా కాలువలను పట్టించుకోలేదు. దీంతో రైతులు అక్కడకక్కడా మరమ్మతులు చేసుకున్నా ఫలితం ఉండటం లేదు. చాలా చోట్ల కాలువలు పూడుకుపోయాయి. పలు చోట్ల గండ్లు పడ్డాయి. ముడుమాల్ ఏ, బీ పథకాల కింద 1700 ఎకరాల కు పైగా సాగునీరందేది. ప్రస్తుతం 600 ఎకరాలకు మాత్రమే. వస్తోంది. చివరి వరకూ నీరు వెళ్లడంలేదు. మధ్యలోనే కాలువలు తెగి నీరు వృథాగా పోతోంది. ఎత్తిపోతల పథకం కింద పంటలు సాగుచేయడానికి రైతులు భయపడుతున్నారు. పెద్ద కాలువలలో చాలా చోట్ల జమ్ము పెరిగింది. ప్రధానంగా కాలువలకు లైనింగ్ లేకపోవడంతో ఆయకట్టు గణనీయంగా తగ్గుతోందని రైతులు తెలిపారు. మురహరిదొడ్డి పథకం దాదాపు 40 ఏళ్ల క్రితం ఏర్పాటైంది. అధ్యక్షులు మారుతున్నా కాలువల తీరు మాత్రం మారడం లేదని రైతులు వాపోతున్నారు .గతంలో 1600 ఎకరాలకు పైగా నీరందించే ఈ పథకం ఇప్పుడు 800 ఎకరాలకు కూడా ఇవ్వడం లేదు. పూడిక తీయడానికి ఏటా రూ.లక్షలలో ఖర్చు పెడుతున్నామని, లైనింగ్ ఏర్పాటు చేస్తే పూర్వంలా సాగునీరందించవచ్చని తెలిపారు.

prajamantalau daily pages (18-11)_times of varha main (13-2).qxd 11/18/2023 6:03 AM Page 4



## అవినీతి అంతం - సీసీఆర్ పంతం

### సీసీఆర్ పోరాట ఫలితమే వైద్యుల సస్పెన్షన్

### సీసీఆర్ ఫౌండర్ ప్రెసిడెంట్ మంచికట్ల అనిల్ కుమార్



**జగిత్యాల నవంబర్ 17 (ప్రజామంటలు):** అవినీతి, అక్రమాలపై నిరంతరం పోరాడే కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ (సీసీఆర్) పోరాట ఫలితమే ఓ మహిళ కడుపులో గుడ్డ పేలుక మరిచి కుట్లువేసిన సంఘటనలో డాక్టర్లతో పాటు నర్సింగ్ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడిందని సీసీఆర్ ఫౌండర్ అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఒక ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో అనిల్ మాట్లాడారు. జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో ఆసుపత్రి వైద్యురాలు, నర్సింగ్ స్టాఫ్ నిర్లక్ష్యంతో ఆపరేషన్ చేసిన మహిళ కడుపులో గుడ్డ పేలికను మరిచిపోయి కుట్లు వేసిన సంఘటనపై సీసీఆర్ ఆధ్వర్యంలో పోరాటం చేశామన్నారు. ఇబ్బందులకు గురైన మహిళకు న్యాయం చేయాలని, వైద్యులపై, సిబ్బందిపై చర్యలు చేపట్టాలని, సీసీఆర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కు, వైద్య ఆరోగ్య కమిషనర్లను ఫిర్యాదు చేశామన్నారు. మా ఫిర్యాదులకు స్పందించిన వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఆసుపత్రి డాక్టర్ శిరీష, ఉమా కవిత స్టాఫ్ నర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారిచేశారని అనిల్ పేర్కొన్నారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నర్సింగ్ స్టాఫ్ రంజిత్ ను తొలగించాల్సిందిగా సంబంధిత ఏజన్సీకి ఆదేశాలు జారీ చేశారన్నారు. అవినీతి అంతం – సీసీఆర్ పంతం అనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అనిల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సెంట్రల్ కమిటీ మెంబర్ బూక్యా చరణ్ కాంత్, జోనల్ కమిటీ మెంబర్ నెవూరి రత్నాకర్, జగిత్యాల జిల్లా సిసిఆర్ సంస్థ సభ్యులు తాలూకా మల్లేష్, బొల్లి లక్ష్మణ్, చుక్క గంగాధర్, ముస్కు అభిషేకర్ రెడ్డి, అంకం భూమయ్య, తేలుకంటి గంగాధర్, తుమ్మనపల్లి జయప్రకాశ్ రెడ్డి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# కావాలి హస్తం - గెలవాలి పొన్నం

### హస్తంలోకి భారీగా చేరికలు

### కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన

### ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి నవంబర్ 17 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకు పెరుగుతుంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఇంటింటా తిరుగుతూ, పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ క్యాడర్ ప్రచారం చేయడంతో భారీ చేరికలు జరుగుతున్నాయి. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పొన్నం ప్రభాకర్ తీవ్రంగా కష్టపడుతున్నారు. అలాగే మిగతా పార్టీల నేతలు సైతం కాంగ్రెస్లో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఈ క్రమంలో భీమదేవరపల్లి మండలం మంగళపల్లి (రాంనగర్), తండాకు చెందిన 80 మంది యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. హుస్నాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొన్నం ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పొన్నం మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## తల్లితండ్రులు ఆడపిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### భేటీ పడావో భేటీ బచావో .. ప్రాజెక్టు అధికారి సిడిపిఓ స్వరూప



**ఎల్కతుర్తి నవంబర్ 17 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో భీమదేవరపల్లి ప్రాజెక్ట్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భేటి పడవో బెటి బచావో కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు అధికారి స్వరూప మాట్లాడుతూ.... కిశోర బాలికల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని లింగ నిర్ధారణ లింగ విభేదాలు చెయ్యడం చట్టరీత్యా నేరమని ఆడపిల్లలపై వివక్షత చూపకూడదని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓతో పాటు ఐసిపిఎస్ అధికారి సునీత సూపర్ వైజర్ శిరీష్ సుజాత కళ్యాణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 17 (ప్రజామంటలు):** జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ రాండ మనేషన్ ప్రక్రియ పూర్తి చేసామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు అభినయ్ నందన్ అభస్తా, తో కలిసి సంబంధిత అధికారులతో పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవ ర్గాల పరిధిలో 275 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మంథని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 130 పోలింగ్ కేంద్రాలు, ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 5 పోలింగ్ కేంద్రాల ఉన్నాయని, వాటికి సిబ్బందిని మనం కేటాయించడం జరుగుతుందని అన్నారు. భూపాలపల్లి రెవెన్యూ జిల్లాలో మొత్తం 410 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి ప్రిసైడింగ్ అధికారి సహాయక ప్రిసిడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం 20% అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. మన జిల్లాలో మొత్తం 522 మంది ప్రిసైడింగ్ అధికారులు, 521 మంది సహాయక ప్రిసైడిం గ్ అధికారులు, 1067 మంది ఓపిఓ లు, పారదర్శకంగా ఎన్.ఐ.సి హైదరాబాద్ రూపొందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. శామ్యూల్, డి.ఎఫ్.ఓ అవినాష్, డి.పి.అర్.ఓ. శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో పలు మజీదులలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించిన నాయకులు



**మెట్ పల్లి నవంబర్ 17 (ప్రజామంటలు):** బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ కి మద్దతుగా పట్టణంలోని పలు మజీదులలో శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే సతీమణి సరోజనమ్మ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులను కలిసి కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమెతో పాటు బిఆర్ఎస్ నాయకులు ముస్లిం పెద్దలను కలిసి అభ్యర్థించారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రానవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్ పల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ వజ్జగిరి శ్రీనివాస్, కౌన్సిలర్ మన్నే ఖాన్, మార్గం గంగాధర్, మోరపు గంగాధర్, గంపెల్లి సంజీవ్. మైనారిటీ నాయకులు నవాబ్, ఖుతుబోద్దిన్ పాషా, జావిద్, ఫారుక్, అజర్, అలీమ్, అన్వర్, వాజిద్ లతో పాటు బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్‌ను

### ఓటు అభ్యర్థించిన బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి

**సనత్ నగర్ నవంబర్ 17 (ప్రజామంటలు):** భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతులపాటి వెంకటరమణను శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సనత్నగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి కలిశారు. సంజీవరెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న మాజీ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా వెంకటరమణను ను కలిసిన మర్రి ఈసందర్భంగా కమలం గుర్తుకు ఓటు వేసి, తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఎస్.ఆర్. నగర్ లో స్థానిక నాయకులతో కలసి మర్రి శశిధర్ రెడ్డి ఎన్నికల పాదయాత్రను నిర్వహించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**సారంగాపూర్ నవంబర్ 17 (ప్రజామంటలు):** మండల నాగునూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దామెర శేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాయికల్ లో పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్. వెంట పాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు, పాక్స్ వైస్ చైర్మన్ బాపి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు యవుసం గంగాధర్, బొల్లారపు గంగాధర్, రాజేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



### 8 సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి

# యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 7,000 జరిమాన

**జగిత్యాల / మెట్ పెల్లి నవంబర్ 17 (ప్రజామంటలు):** జిల్లా మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిది లోని ఒక కాలనీకి చెందిన 8 సంవత్సరాల మైనర్ బాలిక తన ఇంటి దగ్గరలో గల కిరాణం షాప్ లో తినుబండారాలను కొనుకోవడానికి వెళ్ళగా అదే కాలనికి చెందిన కిరాణం షాప్ నిర్వాహకుడు నిందితుడు అయిన ముస్తఫా వయసు 40 సంవత్సరాలు అనే వ్యక్తి బాలికకు మాయమాటలు చెప్పి, బెదిరించి కిరాణం షాప్ వెనుక లో ఉన్న ఒక గదిలోకి తీసుకొని వెళ్లి అత్యాచారం చేయడం జరిగింది. ఈ యొక్క విషయాన్ని ఎవరికైనా చెప్తే ఇంట్లో వాళ్ళని చంపుతా అని బెదిరించడం జరిగింది. ఆ యొక్క బాలిక గురించి చుట్టుపక్కల వెతికిన తల్లిదండ్రులు ఆ యొక్క బాలిక ముస్తాఫ్ఫా కిరాణం షాపు నుండి ఏడుస్తూ బయటకు రావడం గమనించడం జరిగింది. బాధితురాలు యొక్క ఆరోగ్యం గా లేకపోవడం,బాధతో ఉంటే ఆమె తల్లి విజ్ఞప్తి మేరకు తనకు జరిగిన అన్యాయం గురించి తెలపడం జరిగింది. బాదితురాలి తల్లి ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 167/2014 కింద నమోదు చేసి సెక్షన్ 376(2)(ఐ)(ఎన్) 366,506 ఐపీసి %ఒ%సెక్షన్ 4,5(ఎం)ఆర్/డబ్ల్యూ 6 ఆఫ్ పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయగా అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారులు రాజేష్ ఎస్ఐ, రాజశేఖర్ రాజు సీఐ, డిఎస్పి లు నర్సయ్య, పరమేశ్వర్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ గార్లు విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు. పిపి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి సుగాలి నారాయణ అడిషనల్ సెషన్ జడ్జ్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు నిందితుని పై నేరం రుజువు కాగా యావజ్జీవ కారాగార శిక్షతో పాటుగా, రూ 7000 జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించడం జరిగింది. ఈ యొక్క కేస్ లో స్పెషల్ పీపీ బాల త్రిపుర సుందరి, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్, సిఎంఎస్ ఎస్.ఐ రాజు నాయక్,కోర్ట్ కానిస్టేబుల్స్ రంజిత్ కుమార్ మరియు సిఎంఎస్ కానిస్టేబుల్స్ కిరణ్, రాజు లు నిందితులకి శిక్ష పడడంలో గౌరవ కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

# 'తుర్తి' కి ఉదయం బస్సు 'కలేనా!?'



### పిర్యాదు ఇచ్చిన పట్టించుకోని అధికారులు

**కథలాపూర్ నవంబర్ 17 (ప్రజామంటలు):** కథలాపూర్ మండలంలోని మారుమూల ప్రాంతమైన తుర్తికి గత కొన్ని రోజులుగా ప్రొద్దున మొదటి ట్రిప్ బస్సు బంద్ కావడంతో గ్రామ నుంచి యువకులు మర్రిపెల్లి నవీన్ కోరుట్ల డిపో మేనేజర్ కి పది రోజుల క్రితం మొదటి ట్రిప్ అంబారిపేట వరకు వస్తుంది. మా తుర్తి గ్రామానికి రావడం లేదు అని లెటర్ ఇవ్వడం జరిగింది. దానికి సరే నేను మాట్లాడి పంపిస్తా అని అన్నారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు లెటర్ లో కూడా పదవ తరగతి విద్యార్థులకు ప్రొద్దున క్లాసులు ప్రారంభం అయినందున విద్యార్థులు ప్రొద్దున బస్సు రాకపోవడంతో పిల్లలు చలికాలం పూట ప్రొద్దున క్లాసులకి సరైనట్టు హాజరు కావడం లేదు. అంబారిపేట వరకు వచ్చి తిరిగి వయా పోతారం చూసుకొని కోరుట్ల డిపోకి వెళ్లడం జరుగుతుంది. తుర్తి కి ప్రవేట్ బస్సు రావడంతో కిలోమీటర్లు ఎక్కువ అవుతుంది అని చార్జెస్ అవుతలేవు అని తుర్తికి బస్సు బంద్ చేశారు. బస్సు రాక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. గ్రామస్థులు ముఖ్యంగా విద్యార్థులు దీన్ని దృష్టిలో పెట్టుకొని డిపో మేనేజర్ తొందరగా ప్రొద్దున బస్సు పంపుతాది అని ఎదురుచూస్తున్నారు కానీ విద్యార్థుల ఆశలు నిరాశ గా మిగులాయి. ఇప్పటికైనా డిపో మేనేజర్ తక్షణమే స్పందించి మా తుర్తి గ్రామానికి బస్సును నడపవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## గాంధీలో మరో గుర్తు తెలియని డెడ్ బాడీ



**సికింద్రాబాద్ నవంబర్ 17 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో మరో గుర్తు తెలియని డెడ్ బాడీ వ్యవహారం వెలుగు చూసింది. చిలకలగూడ ఎస్.ఐ పి.కిషోర్ కథనం ప్రకారం గాంధీ ఆసుపత్రి ఎమర్జెన్సీ బ్లాక్ ఎదురుగా ఉన్న ఎన్.టీ.పీ.సీ. వెయిటింగ్ హాల్ వద్ద పడి ఉన్న గుర్తు తెలియని యాచకుడి (55) శవాన్ని చూసిన గాంధీ హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వెంటనే ఔట్ పోస్టు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు డెడ్ బాడీ వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో డెడ్ బాడీని మార్చురీకి తరలించి, భద్రపరిచారు. ఫొటోలోని వ్యక్తిని గుర్తుపట్టిన వారు తమను సంప్రదించాలని ఎస్.ఐ విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన




**భీమదేవరపల్లి నవంబర్ 17 (ప్రజామంటలు):** క్యాన్సర్ వ్యాధిపై సరైన అవగాహన కలిగి ఉండాలని మోడీ కేర్ ప్రతినిధి మహేందర్ పేర్కొన్నారు. మండలంలోని ఎస్ఆర్టి, ఏకేవిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ వ్యాధి వచ్చినప్పుడు బాధపడడం కంటే, రాకముందే జాగ్రత్త పడడం మంచిదని పేర్కొన్నారు. క్యాన్సర్ వారికి ఇప్పటికి సరైన మందులు లేవన్నారు. పరిశుభ్రతతో అనేక రోగాలను నయం చేయవచ్చని వివరించారు. ప్రపంచంలో బీస్ట్ క్యాన్సర్ పెరిగిపోతుందని సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ఇప్పటినుండే సరైన జాగ్రత్తలు వహించి క్యాన్సర్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మోడీ కేర్ ప్రొడక్ట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి చార్టర్ ప్రెసిడెంట్ లయన్స్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ప్రెసిడెంట్ ఉప్పుల ప్రవీణ్, ఎస్ ఆర్ టి, ఏకెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్స్ ఎదులాపురం మొగిలి, భూపతి శ్రీకాంత్, మోర కుమార్, ఉడుత

prajamantalau daily pages (18-11)_times of varha main (13-2).qxd 11/18/2023 6:03 AM Page 5



## కాంగ్రెస్‌ను అడ్డుకోవడంలో

# బీజేపీ సఫలం అవుతుందా?




**ప్రభుత్వ వ్యతిరేక ఓట్ల ను చీల్చనున్న బిజేపి**

**తెలంగాణలో ఎవరికోరకీ సైంధవ పాత్ర**

**సిహెచ్ వి ప్రభాకర్ రావు,**

**సీనియర్ జర్నలిస్ట్, 93915 33339**

తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ బలం పెంచుకోవడానికి చేస్తున్న కృషి, ఈ ఎన్నికల్లో అధికార పార్టీకే కాదు, కాంగ్రెస్ పార్టీకి కూడా తీవ్ర నష్టం చేస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నిజంగా క్షేత్ర స్థాయిలో బిజేపి క్యాడర్ లో ఉత్సాహం పెరిగిన కాలంలో ఆకస్మాత్ గా తన రూట్ మార్చుకొన్న బారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పుంజుకొనతుందనే ప్రచారంతో, తన వైఖరిని మార్చుకొందని అనుకొంటున్నారు. దేశంలో బలం పెంచుకొంటున్న కాంగ్రెస్ ను చూసి, కర్ణాటక ఎన్నికల తరువాత, ఇండియా కూటమి ఏర్పాటుతో ఉలిక్కిపడ్డ భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం తెలంగాణలో కాంగ్రెస్ పుంజుకోకుండా చూడడానికి ప్రయత్నిస్తుంది. గత ఎన్నికల్లో ఏకె సీటుకు పరిమితం అయిన బిజేపి, ఉన్న శాసన సభ్యుడు రాజా సింగ్ ను కూడా పార్టీ నుండి సస్పెండ్ చేసి, పూర్తిగా అస్త్ర సన్యాసం చేసిందనుకొన్నారు. కానీ గత ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అధ్యక్షతన మళ్ళీ తన పూర్వ వైభవాన్ని పొందడానికి దుందుడుకుగా చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడానికే గత నెల రోజులుగా బిజేపి అధినాయకత్వం మళ్ళీ తెలంగాణ పై దృష్టి పెట్టిందని పరిశీలకులు భావిస్తున్నారు.

భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేసినా, మొన్నటి వరకు నామ మాత్రంగా పోటీ చేస్తారని అనుకొన్న వారికి షాక్ ఇచ్చేలా ఇతర పార్టీలలోని అసంతృప్త నాయకులను తన పార్టీలోకి ఆహ్వానించి, పార్టీ టిక్కట్టు ఇచ్చి, పోటీలో నిలిపింది. చివరికి తెలంగాణలో ఏమాత్రం ఉనికి లేని పవన్ కళ్యాణ్ పార్టీ అయిన జనసేనతో పొత్తుకు కూడా అంగీకరించింది. ఆధరప్రదేశ్ లో ఏర్పడ్డ రాజకీయ పారిస్థితులలో, చంద్రబాబు నాయుడు అరెస్ట్ తో ఏర్పడ్డ పరిస్థితులను ఆసరాగా చేసుకొని, జనసేనతో పొత్తుకు అంగీకరించినట్లు చెప్పుకొంటున్నారు.



తెలుగు దేశం పార్టీ తెలంగాణలో పోటీ చేస్తానని ప్రకటించినా, చంద్రబాబు అరెస్ట్ తో, ఆ ఆలోచన మానుకొని, పరోక్షంగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వనున్నట్లు వచ్చిన వార్తల నేయతీయంలో, తెలంగాణలోని తెలుగుదేశం అభిమానుల వోట్లు కాంగ్రెస్ కు రాకుండా అడ్డుకోవడానికే ఈ పొత్తు అనే ప్రచారం కూడా ఉంది. జనసేన పార్టీతో బిజేపి కి లాభం కన్నా ఎక్కువ నష్టమే ఉందనే ప్రచారం కూడా ఉంది. కానీ ఆంద్ర ప్రాంత ప్రజల వోట్లు తెలంగాణలో కాంగ్రెస్ కు రాకుండా ఆపద్యంలో ఈ పొత్తు కొంత మీరా ఉపయోగపడుతుందనేది ఆ పార్టీ ఆలోచన కావచ్చు.

స్థానికంగా బాలయమైన అబియారతులు లేని చోట ఇతర పార్టీల నాయకులతో పాటు, పార్లమెంట్ సంభయులను కూడా రంగంలోకి దింపి, కాంగ్రెస్ ను అడ్డుకోవడానికి బిజేపి నాయకత్వం ప్రయత్నిస్తుందనేది పరిశీలకుల భావన, బిజేపి పోటీ చేస్తున్న స్థానాలలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చడం ద్వారా కాంగ్రెస్ ను కోడించాలనేది బిజేపి ఆలోచన అయినా, కొన్ని చోట్ల అది భారతీయ రాష్ట్ర సమితికి కూడా నష్టం చేకూర్చవచ్చేనేది రాజకీయ పండితుల అంచనా. కాంగ్రెస్ పార్టీ తో ముఖాముఖిగా భారతీయ రాష్ట్ర సమితి పోటీ పడే నియోజక వర్గాలలో బిఆర్ ఎస్ పారతీదే పై చేయి అయ్యే సూచనలు ఉన్న చోట కూడా, ఇప్పుడు బిజేపి తో త్రిముఖ్య పోటీ ఏర్పడడంతో బిఆర్ఎస్ పార్టీ కి నష్టం కలగ వచ్చనే ప్రచారం కూడా జరుగుతుంది. బిజేపి కాకుండా, అక్కడక్కడా బహుజన సమాజ పార్టీ కూడా తాము గెలవకున్నా, అధికారి పార్టీకి, మరి కొన్ని చోట్ల కాంగ్రెస్ కు నష్టం కలిగిస్తుంది. బిజేపి గెలిస్తే బీసీ ని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించింది. కానీ ఉన్న బిసి అధ్యక్షున్ని తొలగించి, రెడ్డి ని పార్టీ అధ్యక్షున్ని చేయడంతోనే, ఆ పార్టీకి బీసీలపై ఉన్న చిత్తశుద్దిని ప్రజలు శంకహిస్తున్నారు. ఇక నాలుగు దశాబ్దాలుగా పోరాడుతున్న మందకృష్ణ మాదిగ పోరాటానికి మద్దతు ఇస్తూ, ఎస్సీలలో వర్గీకరణ చేయడానికి కమిటీ వేస్తామని ప్రకటించిన ప్రధాని మోడి ప్రకటన కూడా వారికి కలిసి రావడం లేదు. గతంలో తెలుగుదేశం పార్టీ కూడా ఎల్ బి నగర్ నుండి అనూహ్యంగా బీసీ ఉద్యమకారుడు ఆర్. కృష్ణయ్యకు టిక్కట్టు ఇచ్చి, బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన విషయం మారిచిపోగూడదు. మాడియాగా వర్గీకరణ సమస్య ఇంజంగా పరిష్కరించడం, మోడి అనుకొంటే రెండురోజుల పని. ఆర్డినెన్స్ తో వర్గీకరణ చేయవచ్చని, లేదా డిసెంబర్ లో జరిగే పార్ల మెంట్ సమావేశాల్లో బిల్లు పెడతామని ప్రకటించినా ఆయన చిత్త శుద్దిని తెలంగా ప్రజలు నమ్మే వారేమో. కానీ ఏది లేకుం డా మళ్ళీ కొత్తగా కమిటీ వేయడం అనే ప్రకటన మాదిగల ఆశలపై నీళ్ళు జల్లింది.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌ను అడ్డుకోవడానికి మాత్రమే బిజేపి దూకుడుగా తెలంగాణలో ప్రహకార సభలు నిర్వహిస్తుందని, ప్రధాని మోడి, హెూమ్ మంత్రి అమిత్ శా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జే పి నడ్డా లాంటి మహామహులు సుడిగాలి పర్యటన చేయడం కాంగ్రెస్ ను ఇక్కడ ఓడించడానికే అనే విషయం చెప్పకనే చూపుతుందని పరిశీలకులు అనుకొంటున్నారు.

## మంత్రి తలసానికి మద్దతు తెలిపిన ప్రైవేట్ స్కూల్స్



**సనత్ నగర్ నవంబర్ 17 (ప్రజామంటలు):** సనత్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కు ప్రైవేట్ స్కూల్స్ నిర్వాహకులు తమ సంపూర్త మద్దతు పలికారు. వచ్చే ఎన్నికల్లో సనత్ నగర్ ఎమ్మెల్యేగా తలసాని శ్రీనివాస యాదవ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రైవేట్ స్కూల్స్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించిన మంత్రి తలసాని మరో సారి గెలిచి, హ్యాట్రిక్ సాధించడం ఖాయమని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్రంలో కూడ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ మరోసారి అధికారం లోకి వస్తుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్దిని కోరుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే నని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మంచాల శ్రీనివాసులు తో పాటు ఆయా ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'ఓటరు దయ' కై తిప్పలు

**అంతా ఉచితమంటూ**
**ఊకదంపుడు మాటలతో**
**కపటప్రేమను ఒలకబోస్తూ**
**కలివిడిగా కలిసిపోతూ**
**లేనివరుసలు కలుపుకుంటూ**
**వరసైన పేర్లతో పిలుచుకుంటూ**
**ముందుకు వస్తున్నారు నాయకులు !**
**ఒకరిని మించి మరొకరు**
**స్వంతడబ్బే త్యాగం చేస్తున్నట్లు**
**సంక్షేమపథకాలు వల్లిస్తుంటే**
**సత్వరమే సకలం సిద్ధిస్తుందని**
**సంతోషం పట్టలేక సామాన్యులు**
**ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు..!**
**ఎన్నికలవేళ నాయకులు విచిత్రాలు చేస్తూ**
**ఎత్తులకు పై ఎత్తులు వేసే**
**జిత్తులమారి మాటల మూటలు వినిపిస్తూ**
**మీకున్న బాధలన్నీ తొలగిపోతాయని**
**భ్రమలో ముంచుతున్నారు...**
**మీ వాడినే నంటూ మమకారం చూపెడుతూ,**
**మీ సేవే పరమావధంటూ నయగారాలూ పోతూ,**
**భగవంతుడికి చేరువగు భక్తుడిలా**
**ఓటరు దేవుడి దయకై ఏన్నో తిప్పలు పడుతున్నారు..**
**ముడుపులతో, మాటలమూటలతో**
**నటనలుచూపే నాయకమణులను**
**నమ్మితే నట్టేట ముంచేస్తారు..!**
**నీతి నియమాలతో కూడిన**
**నైతిక విలువలు కలిగిన**
**నాయకులను గుర్తించి**
**వారికే సముచిత స్థానం కల్పిస్తే**
**దేశాభివృద్ధి ధ్యేయంగా,**
**ప్రజానురంజకపాలన వస్తుంది.**
**ప్రజలే పాలకులన్న విషయం**
**సత్యమై నిలుస్తుంది...!**

రచన:
చెరుకు మహేశ్వర శర్మ
రాయికల్

## కుమారుని జన్మదినం... తల్లిదండ్రుల రక్తదానం...



**జగిత్యాల రూరల్ నవంబర్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి కి చెందిన కర్నె రాజేందర్ రెడ్డి-వందన దంపతులు తమ కుమారుని జన్మదినం పురస్కరించుకొని రక్తదానం చేశారు. తన కుమారుని పుట్టిన రోజు పార్టీల పేరుతో అనవసర ఖర్చులు చేయకుండా దంపతులు ఇద్దరూ రక్తదానం చేయడంతో పలువురు అభనందిస్తున్నారు.

## ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థిని 'లక్కీ'



**ఎల్కతుర్తి నవంబరు 17 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న లక్కీ ఉపన్యాస పోటీలో జిల్లా స్థాయిలో ప్రధమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ బయ్యపు సునీత వెల్లడించారు. జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం 2023 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సహకారంతో మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశం మీద పాఠశాల స్థాయి మండల స్థాయి ఉపన్యాస పోటీలో నిర్వహించగా హింగె లక్కీ మొదటి స్థానం నిలిచి మూడువేల నగదు బహుమతితో పాటు రాష్ట్రస్థాయి పోటీకి ఎంపిక కావడంలో ప్రిన్సిపాల్ బి సునీత గైడ్ టీచర్స్ పరకాల శ్రీనివాస్ శివకుమార్ ఉపాధ్యాయులు బృందం హర్షం వ్యక్తం చేశారు. లక్కీ తండ్రి భాస్కర్ ప్రతి ఒక్క టీచర్కు తన కూతుర్ని తీర్చిదిద్దినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పీజీ పరీక్ష ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల విజయకేతనం




**కోరుట్ల నవంబర్ 17(ప్రజామంటలు):** శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన పీజీ రెండవ మరియు నాల్గవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ పీజీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ రెండవ సెమిస్టర్ విభాగంలో పల్లికొండ పావని 8.91 జిపిఏ, మాసుల నవ్య 8.91 జిపిఏ , ముందల ప్రసన్న 8.14 జిపిఏ , వడ్డేపల్లి సౌమ్య 8.13 జిపిఏ , వీరబత్తిని స్వర్ణ 8.1 జిపిఏ ,ఎంఎస్సీ బోటనీ నాలుగవ సెమిస్టర్ విభాగంలో వేగ్యారపు లక్ష్మీ ప్రసన్న 7.2 సిజిపిఏ, కొమురోజీ ప్రియాంక 6.69 సిజిపిఏ, మరియు ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ నాలుగవ సెమిస్టర్ విభాగంలో అస్మ 6.98 సిజిపిఏ, ఫమీద సిలత్ 6.44 సిజిపిఏ సాధించి యూనివర్సిటీలోనే ఉత్తమ ఫలితాలను సాధించారు. కాగా ఉత్తమ జిపిఏ మరియు సిజిపిఏ సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ , డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ అధ్యాపక బృందం అభినందించారు.

## వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతంపేట మహిళలు



**జమ్మికుంట నవంబర్ 17 (ప్రజామంటలు):** హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో భారీగా మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామానికి చెందిన సరోజన ఆధ్వర్యంలో మహిళలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ముఖ్యంగా మహిళలకు పెద్దపీట వేసిందని మహిళలు చైతన్యులై కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆరు గ్యారెంటీలను మీ గడపకు చేరేవరకు నేను కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



## కారు జోరు.... ఇంద్రనగర్ ఉషారు....

**ఎల్కతుర్తి నవంబర్ 17 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం ఇంద్రనగర్ గ్రామములో, హుస్నాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఓడితేలా సతీష్ కుమార్ కి కారు గుర్తుకే ఓటు వేయాలని మా గ్రామములో ఐదవ రోజు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంద్రనగర్ గ్రామ సర్పంచ్ కడారి రమ ప్రసాద్, ఉపసర్పంచ్ కోరే చేరాలు వార్డ్ సభ్యులు జెరిపోతుల శ్రీలత శ్రీధర్, కడారి సందీప్, కడారి విమేజా, బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ అద్దక్షులు, అంబాల రాజ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ యూత్ అద్దక్షులు,కడారి మురళి యూత్ ఉపాద్దక్షులు సందేలా నరేష్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి రాజారాం, కర్రే రాంచంద్రయ్య, అంబేద్కర్ యూత్ ఉపాధక్షులు కడారి రంజిత్ కుమార్ కడారి సురేందర్, బొంకురి ప్రవీణ్, సాతూరి కిరణ్, గొర్రె ఇద్దయ్య, మిట్టపల్లి కొమురయ్య, కోరే సాయికృష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేటలో నేడు మంత్రి తలసాని పాదయాత్ర



**సనత్ నగర్ నవంబర్ 17 (ప్రజామంటలు):** ఈరోజు 18 శనివారం సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ బన్సీలాల్ పేట డివిజన్ లో ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహిస్తారని డివిజన్ పార్టీ ఇంచార్జీ బాలరాజ్ యాదవ్ తెలిపారు. డివిజన్ లోని హాబిటేట్ అలైట్, గాంధీనగర్ కాలనీ, పొట్టి శ్రీరాములు కాలనీ, అరుణ్ జ్యోతి కాలనీ, జీవైఆర్ కాలనీ, సోమప్ప మఠం, దేవి నగర్ కాలనీలో మంత్రి పాదయాత్ర జరగనుంది. ఈ మేరకు శుక్రవారం డివిజన్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పాదయాత్ర సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కే. హేమలత, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ అభివృద్ధి జరగాలంటే కౌశిక్ రెడ్డి గెలవాలి

### వ్యక్తి గుణగనాలు చూసి ఓటు వెయ్యండి

### రాయి ఏదో, రత్నం ఎదో చూడాలి : ముఖ్యమంత్రి కేసీఆర్





**జమ్మికుంట నవంబర్ 17 (ప్రజామంటలు):** భారత దేశములో 75 ఏళ్ల స్వాతంత్ర్యం పూర్తి అయ్యాక కూడా ప్రజాస్వామ్య ప్రక్రియ లో పరిణతి రాలేదని హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాదసభలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ ఎన్నికలు వచ్చాయి అంటే అబద్దాలు,ఆరోపణలు ప్రతిపక్షాలు మొదలు పెడతాయి.ఏ దేశమూ లో ప్రజాస్వామ్య ప్రక్రియ లో పరిణతి వచ్చిందో ఆ దేశం అభివృద్ధి చెందినాయి.హుజురాబాద్ నియోజక వర్గంలో బి అర్ ఎస్ నుండి కౌశిక్ రెడ్డి పోటీ లో ఉన్నారు.కాంగ్రెస్ నుండి ఒకతను,బీజేపీ నుండి ఒకతను పోటీలో ఉన్నారు.నిలబడ్డ వ్యక్తి గుణ గనాల గురించి ఆలోచన చేయాలి.నిలబడ్డా వ్యక్తి ఏ పార్టీ ఉంది ఆలోచన చేయండి.గుడ్డి గా ఎదో ఒక ఊపులో వోట్ వేయద్దని,బి అర్ ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల హక్కుల ను కాపాడటం కోసం పుట్టింది.ఆగం ఆగం కావద్దని, మంది మాటలు పట్టుకోని మార్వనం పోతే మల్ల వచ్చే వరకు ఇల్లు కాలినట్లు ఉంటుందని సామెతలు వేస్తూ ప్రజలలో జోష్ తెస్తూ మాట్లాడారు. 2004 మేము రాష్ట్రం ఇస్తామని కాంగ్రెస్ మనతో పొత్తు పెట్టుకొని అధికారం లోకి వచ్చి తెలంగాణ రాష్ట్రం ఇవ్వక దోకా చేశారు. అలాంటి సమయములో మీ అందరి సహకారముతో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే భయపడి తెలంగాణను ఇచ్చాన కాంగ్రెస్ చరిత్ర ఆదని తెలిపారు.ఇగ బీజేపీ వాళ్లు నేను 100 ఉత్తరాలు రాసిన కూడా ఒక్క నవోదయ పాఠశాల కూడా ఇవ్వలేదని,ఒక్క మెడికల్ కాలేజ్ కూడా ఇవ్వని బీజేపీ కి ఓటు ఎందుకు వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మోడీ రైతుల కరెంట్ మోటార్లకు మీటర్లు పెట్టు మన్నాడని అయిన నేను ససేమిరా వినలేదని అన్నారు. రైతు బంధు వేస్ట్ అన్నారని, అయిన వినలేదని దాన్ని రాబోయే రోజుల్లో ఎకరానికి 16వేలు రైతు బంధు వస్తుందని అన్నారు.అది రావాలంటే కౌశిక్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 3 గంటల కరెంట్ ఇస్తే చాలు అంటున్నాడని, ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తాము అంటున్నారని వారి పై మండిపడ్డారు. ధరణి వల్లనే రైతు బంద్ పైసలు మీ ఖాతాలో పడుతున్నాయని, ధాన్యం కొంటే కూడా మీ డబ్బులు ఖాతాలో పడుతున్నాయని తెల్పపారు. ధరణి తీసేస్తే వైకుంఠం ఆటలో పెద్ద పాము మింగినట్లు బ్రోకర్ వ్యవస్థ ఎక్కువ అవుతుంది హెచ్చరించారు. ఉపఎన్నికల్లో బీజేపీ ఆయన గెలిచి ఏమి చేశాడని ప్రశ్నించారు. మళ్ళీ 100 కు వంద శాతం బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, మీరు వేరే పార్టీ కి ఓటు వేస్తే మిరే మునిగి పాత్రన్నారు. ఇక్కడ ఈటెల రాజేందర్ కంటే ముందు బిఆర్ఎస్ జెండా మోసిన వ్యక్తి పాడి సాయినాథ్ రెడ్డి అని అన్నారు. కౌశిక్ రెడ్డి నా కొడుకు లాంటి వాడని అన్నారు. కౌశిక్ రెడ్డి అడిగిన మండలాలు నేను ఏర్పాటు చేస్తానాని అన్నారు. కౌశిక్ రెడ్డి ఇచ్చిన హామీలు అన్ని నేను దగ్గర ఉండి నేను బాధ్యత తీసుకొని అభివృద్ధి చేస్తాను అని అన్నారు. కాబట్టి అందరూ మీ ఓటు వేసి కౌశిక్ రెడ్డి ని గెలిపించాలని అన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారి



**జగిత్యాల నవంబర్ 17 (ప్రజామంటలు):** పోలింగ్ కేంద్రలాలో సౌకర్యాలు, ఏర్పాట్లను జగిత్యాల, ధర్మపురి సాధారణ ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్ర పరిశీలించారు. శుక్రవారం రాయికల్ మండలంలోని చేర్లకొండాపూర్, రామరావుపల్లి, ఇటిక్యాల, జగన్నాథపూర్ కేంద్రాలతో పాటు ఒడ్డెర కాలనీలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. దూరంగా ఉన్న ఒడ్డెర కాలనీలోని ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళడం, పోలింగ్ కేంద్రాలలోని వసతి ఏర్పాట్ల పై ఆయా మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసిల్దార్, తదితదురులు పాల్గొన్నారు.

## మోత్కుపల్లిలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు



**అక్కన్నపెట్ నవంబర్ 17 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మోత్కుపల్లిలో అక్కన్నపెట్ జెడ్ పిటిసి భూక్యా మంగా ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మోత్కుపల్లి గ్రామ సర్పంచ్ గొర్ల కుమార్ స్వామితో పాటు గ్రామ యువత మహిళలు ప్రచారం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చాక మ్యానిఫెస్టోలో నీ పథకాలు ప్రజలందరికీ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వేముల శ్రీనివాస, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఏల్పుగొండ రవీందర్, నాయకులు చీమల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యాన్ని పట్టుకున్న ఎక్సైజ్ సీఐ రాధ, ఫ్లయింగ్ స్క్వాడ్



**మల్లాపూర్ నవంబర్ 17 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం సాతారం గ్రామ శివారులో ప్రధాన రహదారిపై ఎక్సైజ్ సీఐ రాధ తన సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి రేగుంట నుంచి సాతారం గ్రామానికి తరలిస్తున్న పదివేల విలువ గల అక్రమ మద్యాన్ని మరియు ద్విచక్ర వాహనాన్ని పట్టుకొని బి. రాజి రెడ్డి బుచ్చయ్య మీద కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది ఏ. ప్రవీణ్ కుమార్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్ అఫ్రోజ్, రాంచందర్ మరియు సివిల్ పోలీస్ కానిస్టేబుల్, తదితరులు పాల్గొన్నారు.

## మ్యాచ్ టికెట్ల కోసం ఎగబడిన ఫ్యాన్స్



విశాఖలో క్రికెట్ ఫీవర్ అపుడే స్టార్ట్ అయిపోయింది..భారత్–ఆస్ట్రేలియా మధ్య విశాఖ వేదికగా జరగనున్న టీ20 మ్యాచ్‌కు ఆఫ్‌లైన్‌లో టికెట్ల అమ్మకం ప్రారంభమైంది. ఇప్పటికే ఆన్‌లైన్ టికెట్ల విక్రయం పూర్తి కాగా. శుక్రవారం (నవంబర్ 17) నుంచి ఆఫ్‌లైన్‌లో అమ్ముతున్నారు.దీంతో టికెట్ల కోసం కౌంటర్ల వద్ద యువత ఎగబడ్డారు. మహిళలు సైతం టికెట్లకు పోటీపడ్డారు. మధురవాడలోని క్రికెట్ స్టేడియంతో పాటు మున్సిపల్ స్టేడియం, గాజువాకలోని ఇండోర్ స్టేడియంలో టికెట్లను విక్రయిస్తున్నారు. టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి.. ఆన్‌లైన్‌లో టిక్కెట్లు దొరక్కపోవడంతో ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు కోసం ఫ్యాన్స్ బారులు తీరారు. చాలా రోజుల తర్వాత విశాఖలో క్రికెట్ మ్యాచ్ జరుగుతుండటంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. మొత్తానికి విశాఖకు క్రికెట్ ఫీవర్ పట్టుకుంది. కాగా ఈ మ్యాచ్‌కు సంబంధించి రూ.600, 1,500, 2,000, 3,000, 3,50, 6,000 ధరల్లో టికెట్లను అందుబాటులో ఉంచారు. టికెట్లను కొనుగోలు చేసేందుకు జనాలు పెద్ద ఎత్తున రావడంతో విశాఖలో సందడి వాతావరణం కనిపిస్తోంది. టికెట్ల కోసం కొందరు యువకులు గురువారం రాత్రి స్టేడియాల దగ్గరే నిద్రపోయారు. మహిళలు సైతం శుక్రవారం వేకువజాము నుంచే క్యూలైన్లలోకి చేరుకుని టికెట్ల కోసం పోటీ పడ్డారు.కాగా ప్రతిష్ఠాత్మక వరల్డ్ కప్ పూర్తికాగానే నవంబర్ 23 నుంచి భారత్, ఆస్ట్రేలియా మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. విశాఖపట్నం, తిరువనంతపురం, గౌహతి, నాగ్‌పూర్, బెంగళూరు వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. రెండో మ్యాచ్ నవంబర్ 26న, మూడో మ్యాచ్ నవంబర్ 28న, నాలుగో మ్యాచ్ డిసెంబర్ 1న, ఐదో, చివరి మ్యాచ్ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో కాకుండా బెంగళూరులో జరగనుంది.

## కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్





**గొల్లపల్లి నవంబర్ 17 (ప్రజామంటలు):** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్నివర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్ బి, డి.ఎస్.పి రవీందర్ తెలిపారు. శుక్రవారం గొల్లపల్లి మండల కేంద్రంలో సాయంత్రం అంబేద్కర్ చౌరస్తా నుండి నల్లగుట్ట వరకు దాదాపు 300 మంది జిల్లా పోలీస్, కేంద్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ వంటి కవాతును జిల్లా ఎస్ బి, డిఎస్పి జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి. మాట్లాడుతూ.... ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఒక ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతం గా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని డిఎస్పి అన్నారు. ఈ యొక్క ఫ్లాగ్ మార్చ్ ని జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పట్టణాల్లో కూడా నిర్వహించడం జరుగుతుందని జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా రెండు బిఎస్ఎఫ్ కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లా కి రావడం జరిగిందని అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఎస్బి డిఎస్పి రవీందర్, ఇన్స్పెక్టర్ ధర్మేందర సింగ్, సీఐ రమణమూర్తి, ధర్మపురి ఏస్ఐ దత్తాద్రి, బుగ్గారం ఎస్ఐ సందీప్, గొల్లపల్లి ఎఎస్ ఐ నరేష్, బి ఎస్ ఎఫ్ కమాండెంట్ ధర్మేందర్ బాటియా , పోలీస్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ గణేశ్, ప్రకాష్, వేణు, పూర్ణ, బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చిత్తశుద్ధి లేని బిఆర్ఎస్ నాయకులు

### ఉద్యమకారులకు గుర్తింపు లేదు, దళిత బహుజన నాయకులకు స్థానం లేదు : జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్



**చిగురుమామిడి నవంబర్ 17 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీలో నిస్వార్థమైన, పనిచేసిన ఉద్యమ కారులకు గుర్తింపు లేదని ఉద్యమ ద్రోహులకు, పారచ్యూట్ లీదర్లకు, భజన పరులకు, చెంచగిరి చేసేవాళ్లతో నిండిపోయిందన్నారు. ఇలాంటి నాయకులకు అభివృద్ధి మీద చిత్త శుద్ధి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. బి అర్ ఎస్ లో కార్లు, ఖద్దరు, కరెన్సీ ఉన్నవాళ్లే రాజ్యమేలుతున్నారని దళిత బహుజన నాయకులకు స్థానం లేదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఆత్మ గౌరవం కోసం ఏర్పడ్డ తెలంగాణ 9 ఎండ్ల కాలములో అప్పుల కుప్పగా మారిందన్నారు. బలిదానమైన యువకుల ఆత్మ ఘోష బి అర్ ఎస్ ప్రభుత్వాన్ని శాపిస్తుందన్నారు. ఉద్యోగాల కోసం కొచింగుల పేర, దరఖాస్తు పేర లక్షల రూపాయలు అప్పుల పాలైనరన్నారు. నిరుద్యోగ యువకులు, మహిళా పావలా వడ్డి రుణాలు లేక నిర్వీర్యం అవుతుందన్నారు. రైతు బంధు, రుణమాఫీ పథకాలు లోపభయిష్టమైనవన్నారు. మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూం నిర్మాణం కాలేదని, బిసి బంధు చేతివాటం అని, దళిత బంధు ఊసే లేదన్నారు. అభివృద్ధి విషయంలో పక్క నియోజక వర్గాలు సత్వర అభివృద్ధి సాదించాయని, సమగ్ర అభివృద్ధి సాధించక పోవడానికి నాయకుల అసమర్థత కారణమన్నారు. ఈ ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ తెలంగాణ పోరాటంలో భాగస్వామ్యులైన సబ్బండ కులాలు, సకల జనులు మరో సామాజిక, ప్రజాస్వామ్య తెలంగాణ సాకారం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అత్యధిక మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిదులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, గునుకుల రాజేశ్వర్ రెడ్డి బీసీ సెల్ ప్రెసిడెంట్ పొన్నం సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనకయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు ప్రశాంత్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల రమేష్, అందే సురేష్, కవ్వంపల్లి సంజీవ్, కోనేటి రాములు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వార్నర్ ఖాతాలో అరుదైన రికార్డ్

ఈ ఎడమచేతి వాటం ఆటగాడు 2019 ప్రపంచ కప్ ఎడిషన్‌లో 647 పరుగులు చేశాడు. ప్రస్తుత ప్రపంచకప్‌లో 528 పరుగులు చేశాడు. మొత్తంగా రెండు ప్రపంచ కప్‌లలో 500 కంటే ఎక్కువ స్కోర్ చేసిన మూడవ బ్యాటర్‌గా వార్నర్ నిలిచాడు.ఈ క్రమంలో రెండు వేర్వేరు వన్డే ప్రపంచకప్ ఎడిషన్‌లలో 500 పరుగులు చేసిన మొదటి ఆస్ట్రేలియా బ్యాటర్‌గా నిలిచాడు. గురువారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీఫైనల్‌లో డేవిడ్ వార్నర్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కేవలం 18 బంతుల్లోనే 1 ఫోర్, 4 సిక్సులతో 29 పరుగులు చేసి, పెవిలియన్ చేరాడు. ఈ క్రమంలో రెండు వేర్వేరు వన్డే ప్రపంచకప్ ఎడిషన్‌లలో 500 పరుగులు చేసిన మొదటి ఆస్ట్రేలియా బ్యాటర్‌గా నిలిచాడు. ఈ ఎడమచేతి వాటం ఆటగాడు 2019 ప్రపంచ కప్ ఎడిషన్‌లో 647 పరుగులు చేశాడు. ప్రస్తుత ప్రపంచకప్‌లో 528 పరుగులు చేశాడు. మొత్తంగా రెండు ప్రపంచ కప్‌లలో 500 కంటే ఎక్కువ స్కోర్ చేసిన మూడవ బ్యాటర్‌గా వార్నర్ నిలిచాడు. ఇక టీమిండియా తరపున సచిన్ టెండూల్కర్ (1996, 2003), రోహిత్ శర్మ తర్వాత ( 2019, 2023) రెండు ఎడిషన్లలో 500ం స్కోర్లు నమోదు చేశారు.

### ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ కి మద్దతుగా

## జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే సతీమణి రాధిక ప్రచారం..







**జగిత్యాల రూరల్ నవంబర్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం వంజరపల్లి గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ కి మద్దతుగా ఇంటింటా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే సతీమణి రాధిక. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత గంగాధర్ రూరల్ మండలం పార్టీ రైతూ బంధు నాయకులు బాల ముకుందం, అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ మహేష్, ఉప సర్పంచ్ ప్రణవి, మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి, గంగారెడ్డి నాయకులు మహేష్, వెంకన్న రాజు, హరిష్, లింగం, మల్లయ్య, లింగం, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు ఆర్య

వైవిధ్యభరితమైన సినిమాలు చేస్తూతనకంటూ సౌత్ ఇండస్ట్రీలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో ఆర్య . ఇక ఆర్య నటించిన తమిళ సినిమాలు తెలుగులో కూడా డబ్ అయ్యి మంచి విజయం సాధించాయి. అయితే ఆర్య ఓ కొత్త వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా వెబ్‌సిరీస్ 'ది విలేజ్'. మిలింద్ రాజు దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఈ వెబ్ సిరీస్ విడుదల కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సిరిస్ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఆర్య తన ఫ్యామిలీతో కలిసి రోడ్ ట్రిప్ కి వెళుతుండగా వారి వాహనం పాడవ్వడంతో ట్రైలర్ మొదలవుతుంది. ఇక ట్రైలర్ గమనిస్తే.. తన ఫ్యామిలీతో కలిసి ఆర్య ఒక భయంకరమైన గ్రామంలో చిక్కుకుంటాడు.

